పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

హైదరాబాద్, బుధవారం 21 మే 2025
మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

మతానికి ఆధారం

## అడుగుతారా..?

**- వక్ఫ్ చట్టంపై సుప్రీంలో పిటిషనర్ల ప్రశ్న**



**న్యూఢిల్లీ మీడియా టుడే :** కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మంగళవారం సుప్రీంకోర్టులో మరోసారి వాడీవేడిగా వాదనలు సాగాయి. తొలిసారి విచారణ చేపట్టిన సీజేఐ బీఆర్ గవాయ్ ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప పార్లమెంట్ ఆమోదించిన చట్టాలపై తాము జోక్యం చేసుకోబోమని తెలిపారు. అనంతరం ఈ చట్టాన్ని సవాల్ చేయడానికి తగిన కారణాల్ని పిటిషనర్ల న్యాయవాదులు ఏకరువు పెట్టారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించారు.కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టం కారణంగా సెంట్రల్ వక్ఫ్ బోర్డులో ముస్లింలు మైనార్టీలుగా మారుతున్నారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. 22 మంది సభ్యుల్లో 10 మంది ముస్లింలు ఉంటే మరో 10 మంది న్యాయనిపుణులు, బ్యూరోక్రాట్ ఉన్నారన్నారు. అలాగే కేంద్ర మైనార్టీ మంత్రి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న హిందూ, సిక్కు మత సంస్థల్లో హిందూయేతరులు కానీ ముస్లింలు కానీ ఒక్కరు కూడా లేరన్నారు. వక్ఫ్ ఆస్తిని సృష్టించడం సెక్యులర్ కాకపోవచ్చని, కానీ ముస్లింలు దేవుడికి సమర్పించుకునే ఆస్తి అన్నారు. అలాగే పిటిషనర్ల తరఫున హాజరైన మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి కూడా తన వాదన వినిపించారు. ఇందులో

2లో..

## ఆరోగ్యకర ప్రపంచం కోసం

# 3 సూత్రాలు

**- వెల్లడించిన ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ మీడియా టుడే :** 'వన్ వరల్డ్ ఫర్ హెల్త్' అనే ఉమ్మడి భావనతో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారాన్ని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన కోసం మూడు సూత్రాలను పాటించాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఐక్య (సమ్మిళిత) భావన, సమగ్ర దృష్టి, సహకార భావంతో ప్రపంచ దేశాలు ముందుకు సాగితే ఆరోగ్యకరమైన ప్రపంచం సాకారం అవుతుందని మోదీ చెప్పారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరుగుతున్న 78వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సదస్సును ఉద్దేశించి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా భారత ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సమ్మిళిత భావనకు గొప్ప నిదర్శనంగా మోదీ అభివర్ణించారు. అది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని, దాని ద్వారా భారత్‌లో 58 కోట్ల మందికి ఉచిత చికిత్సను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాన్ని ఇటీవలే 70 ఏళ్లకుపైబడిన భారతీయులకూ విస్తరించామని మోదీ చెప్పారు. 'ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్‌తో ఈ సంవత్సరం జూన్ 21న భారత్‌లో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రపంచ దేశాలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచానికి యోగాను అందించిన భారతదేశం నుంచి ఈ ఆహ్వానాన్ని అందుకోవాలని కోరారు. "భారతదేశం అందిపుచ్చుకున్న చాలా సాంకేతికతలను గ్లోబల్ సౌత్ దేశాలతో పంచుకోవడానికి మేం సిద్ధం. వారికి అండగా నిలుస్తాం. ఆయా దేశాల్లో ఉన్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయం చేస్తాం. ఆరోగ్య రంగంలో భారత్ తీసుకొచ్చిన డిజిటలైజేషన్ విధానాలు, సాంకేతికతల వల్ల ప్రభుత్వ ఖర్చులు చాలావరకు తగ్గాయి. ఆరోగ్య అంశాల్లో ఏ దేశమూ వెనుకబడిపోకుండా చూసుకుందాం" అని మోదీ ఈసందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను ప్రపంచదేశాలు సహకారంతో ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)కు చెందిన ఇంటర్ గవర్న్‌మెంటల్ నెగోషియేటింగ్ బాడీ (ఐఎన్‌బీ)తో ఒప్పందంపై జరిగిన చర్చలు సక్సెస్ అయ్యాయి. ఇది గొప్ప విషయం. ఇందుకుగానూ డబ్ల్యూహెచ్ఓ, దాని సభ్య దేశాలను అభినందనలు అని మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన భూగ్రహాన్ని నిర్మిస్తూనే, భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను సహకారంతో ఎదుర్కొనే విషయంలో ప్రపంచదేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతకు ఈ ఒప్పందమే నిదర్శనమన్నారు. "క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, వాటిని నిర్ధారించే ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాల పెద్ద నెట్‌వర్క్ భారత్‌లో ఉంది. వేలాది మంది ప్రభుత్వ ఫార్మసిస్టులు మార్కెట్ కంటే చాలా తక్కువ ధరకే అధిక నాణ్యత కలిగిన మందులను అందిస్తున్నారు" అని భారత ప్రధాని తెలిపారు. "దేశంలో జరిగే అన్ని రకాల వ్యాక్సినేషన్లను ట్రాక్ చేయడానికి వీలుగా భారతదేశానికి ఒక డిజిటల్ వేదిక ఉంది. దాని ద్వారా మేం గర్భిణులు, పిల్లల టీకా కార్యక్రమాన్ని సులభంగా మానిటర్ చేస్తాం. టెలీ మెడిసిన్ అనేది ప్రతీ ఒక్కరిని వైద్యులకు చేరువ చేసింది. భారత్‌లో ప్రారంభించిన ఉచిత టెలీ మెడిసిన్ సేవను ఇప్పటివరకు 34కోట్ల

2లో..

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కమిటీ

**- ఆరుగురు ఉన్నతాధికారులతో ఏర్పాటు**







**హైదరాబాద్ మీడియా టుడే**
హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాద ఘటన 17మంది ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఈ అతిపెద్ద అగ్ని ప్రమాద ఘటనకు గల కారణాలను లోతుగా విచారించడానికి, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు ఆరుగురు సీనియర్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి, రవాణా శాఖ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ ఈ కమిటీ వివరాలను వెల్లడించారు. ఈ కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి ఉన్నారు.అలాగే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొడక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఏవి రంగనాథ్, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ సభ్యులుగా ఉన్నారు . తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే కుటుంబానికి చెందిన 17మంది మృతి చెందిన ఈ దారుణ దుర్ఘటన పైన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసే సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశించారు.భవిష్యత్తులో ఇటువంటి అగ్ని ప్రమాదాలు

2లో..

# అనంచిన్నిపై తొలి కేసు కొట్టివేత

## ఫిర్యాదు కన్నా ముందే ఎఫ్ఆర్ కేసు కొట్టేసిన సుప్రీంకోర్టు

- దేశ చరిత్రలో తొలిసారి
- ఐ.పి.ఎస్. మీదే ఆరోపణలు
- తప్పించుకోలేక అనేక తప్పుడు కేసులు
- ఖమ్మం న్యాయస్థానంలో కొనసాగుతున్న న్యాయవిచారణ
- వేధించిన పోలీసుల భవిష్యత్తు ఏమిటి.?
- అండగా నిలిచిన 'మీడియా టుడే'





**హైదరాబాద్ మీడియా టుడే** పుష్కరకాలంగా ఓ పాత్రికేయుడు పోలీసు శాఖ పొరపాటు చేసిందంటూ న్యాయస్థానంలో పోరాటం. కింద స్థాయిలో కేసు కొట్టివేత. ఎట్టకేలకు ఆ అసంబద్ధమైన కేసును చివరకు సుప్రీంకోర్టు నేడు (మంగళవారం) కొట్టివేసింది. చట్టాలను కాపాడాల్సిన పోలీసు అధికారులు న్యాయ వ్యవస్థను తన ఇష్టారాజ్యంగా వాడుకున్న అసాధారణ సంఘటనకు ఖమ్మం వేదిక అయింది. భారతదేశ న్యాయ చరిత్రలో ఓ అసాధారణ సంఘటన. పోలీసు వ్యవస్థకు ఈ అధికారుల కారణంగా తలవంపులు తెచ్చిన పరిస్థితి. నేరగాళ్లు వందమందితప్పించుకున్నా పర్వాలేదు. కానీ ఒక నిర్దోషికి శిక్ష పడకూడదనే అత్యున్నత ఆశయంతో మనదేశంలోని ప్రతి న్యాయస్థానం సగర్వంగా నూట నలభై కోట్ల ప్రజానికానికి పెద్ద దిక్కుగా సేవలందిస్తోంది. సత్యం మాత్రమే పలకాలని జాతిపిత ఫొటో ప్రతి కార్యాలయంలో కనిపిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజా పన్నులతో జీతాలు పొందుతున్నారని తెలుసు. పోస్టుమ్యాన్, డ్రైవర్లు, గురా?లు, అటవీ అధికారులు, పోలీసులు...ఇలా ప్రభుత్వ ఉద్యోగులలో కొందరు ఖాకీ రంగు దుస్తులలో ప్రతినిత్యం ప్రజలకు సేవలందించే వారే. మరి ఒక్క పోలీసు మాత్రమే న్యాయ వ్యవస్థకు ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తుంది. రక్షణ కల్పించడానికి మాత్రమే పోలీసు ఉద్యోగి అహర్నిశలు కష్టపడే వారెందరో ఉన్నారు. ఈ కథనం పోలీసుశాఖకు వ్యతిరేకం కాదు. అందులోని నీచ, నికృష్టులకు చెంపదెబ్బ లాంటిది. న్యాయవ్యవస్థను వికృత అధికారులు ఎలా తప్పుదారి పట్టిస్తూ, తప్పు మీద తప్పు చేసుకుంటూ వెళ్ళారు. ప్రతిది పక్కాగా చేశామని ధీమాతో అధికార దుర్వినియోగం.ఆధారాలన్నీ ఇచ్చారు. 12ఏళ్ళ పాటు బాధితుడు అనేక ఆధారాలను సంపాదించాడు. అందులో వీడియోలు కూడా ఉండటం విశేషం. ఈ కథనంలోని ప్రతి అక్షరం లిఖితపూర్వక ఆధారాలతో అందిస్తున్నది.

### అసలేం జరిగింది.?:

2013, ఆగస్టు15వ తేదీ.. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.అదే సమయంలో తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లాలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్... దేశం నెవ్వెరపోయే కుట్రకు తెర లేచింది. ఎఫ్.ఐ.ఆర్, ఇతర ప్రక్రియలకు రోజుల తరబడి ఆలస్యం చేసే పోలీసులు ఈకేసులో కేవలం 11 నిమిషాలలో ఆ ప్రక్రియ మొత్తం పూర్తి చేయడం గమనార్హం. ఉదయం ఆరు గంటలకు ఫిర్యాదు. జనరల్ డైరీలో ఎంట్రీ, వెంటనే ఎఫ్.ఐ.ఆర్. అ వెంటనే పంచనామాలు, విచారణ పూర్తి, ఖమ్మానికి 200 కి.మీ. దూరంలోని హైదరాబాద్ లోని నిదింతుని ఇంటకు ఉదయం 6.11 నిమిషాలకే చేరుకున్న పోలీసులు. ఇది ఎలా సాధ్యం..? అని అడిగితే వారు వచ్చిన ట్రాన్స్ ఫోర్ట్ లేఖను ముచ్చటగా మూడుసార్లు అందించారు. అందులోని కేసు వివరాలలోకి వెళితే అది పోలీసుల చేతులలో ముగిసిన కేసుగా తేలింది.

### హైకోర్టు ఆదేశాలా..? అయితే మాకు ఏంటి..?

ఈ కేసులో 'అన్ని చర్యలు ఆపుచేయాలని' రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం సెప్టెంబరు 4వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులు అటు పోలీసుశాఖకు, ఇటు న్యాయశాఖకు అదే నెల 17న అందాయి. అయితే తాము చాలా.. చాలా గొప్పోళ్ళమని భావించే ఖాకీ ఉద్యోగి హైకోర్టు ఆదేశాలను 'త్రోసి రాజు' అంటూ 19వ తేదీన చార్జిషీట్ వేశారు. అభ్యంతరం వ్యక్తం చేయాల్సిన న్యాయాధికారులు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. తాము ప్రతిదీ ఖచ్చితంగా చేశామని లిఖితపూర్వకంగా రాసి మరీ వ్యవస్థలన్నింటినీ 12 ఏళ్ళుగా పోలీసులు పక్కాగా నమ్మించారు. ఈ విషయాలన్నీ నాటి సిఐ వెంకటేష్, ఈ కేసు విచారణ అధికార హోదాలో ధృవీకరించి మరీ ఇచ్చారు. ప్రస్తుతం ఈయన ఏ.సి.పిగా పనిచేస్తున్నారు. ఈ వ్యవహారంలో నాటి జిల్లా ఎస్పీ ప్రమేయం ఉన్నట్లు అనేకసార్లు బాధితుడు చెప్పాడు. ఆయన అరుపులు అరణ్య రోదనగా మిగిలింది. అంతా పోలీసులదే నిజమని నమ్మారు. ఇప్పుడు అందరి బతుకులు బయటపడ్డాయి.

### ఇలా జరగాలి..?

'ఏ పోలీసు స్టేషనులో అయిన ఎఫ్.ఐ.ఆర్. అయితే 24 గంటలలోగా సంబంధిత న్యాయస్థానానికి ఆ విషయాన్ని తప్పక తెలియజేయాలి' అనే నిబంధన ఉంది. అన్యాయం తాత్కాలికంగా నిజమనే భ్రమలో ఉంచుతుంది. నిజం నిలకడ మీద తెలుస్తోంది. అన్న చందాన బాధితుడు న్యాయశాఖలోని రికార్డులు సంపాదించాడు. ఫిర్యాదు ఆగస్టు 15, ఉదయం ఆరు గంటలకు అందగా వెంటనే ఎఫ్.ఐ.ఆర్. అయితే ఆ రోజు జాతీయ సెలవు దినం కావడంతో ఆగస్టు 16వ తేదీన న్యాయస్థానానికి ఆ ఎఫ్.ఐ.ఆర్ చేరాలి. కానీ ఆగస్టు 14వ తేదీన అవే సెక్షన్లు, అదే ఎఫ్.ఐ.ఆర్ అందినట్లు సంబంధి న్యాయాధికారి రిజిస్టర్ లో స్వయంగా సతంకం చేశారు. అంటే ఫిర్యాదు కన్న ఒకరోజు ముందే న్యాయస్థానానికి చేరింది. ఈ విషయాలపై కోర్టు ధిక్కారణ కేసు కూడ బాధితుడు ఆధారాలతో హైకోర్టులో దాఖలు చేశారు.ఈ విషయాలపై హైకోర్టులో వాదోపవాదాలు జరగగా... కేసును, కోర్టు ధిక్కారణ కేసును కలిపి హైకోర్టు కొట్టేసింది.

### కొసమెరుపు:

తనను పుష్కర కాలంగా వేధించిన పోలీసుల పరిస్థితి ఏమటనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వెయిట్ అండ్ సీ..!

### కొట్టిపడేసిన సుప్రీంకోర్టు

హైకోర్టు ఆదేశాలను ఛాలెంజ్ చేస్తూ వాది అనంచిన్ని వెంకటేశ్వరరావు సుప్రీంకోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. దీనిపై మంగళవారం జరిగిన వాదోపవాదాలు విన్న సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ వ్యాజ్యంలో అనంచిన్ని వెంకటేశ్వరరావు వ్యక్తిగత కారణాలతో వైదొలిగిన ముంబై హైకోర్టు జస్టిస్ శేషాద్రి నాయుడు, లా టాపర్ విధి పంకజ్ ఠాకర్ (న్యూఢిల్లీ) వారిని తన తరఫున వాదనల కోసం ఎంచుకున్నారు.

## పేర్లు రాసిపెట్టుకోండి..

## సినిమా చూపిస్తాం



**అమరావతి మీడియా టుడే** వల్లభనేని వంశీ, నందిగం సురేష్‌లను వేధిస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మన టైం వస్తుంది "సినిమా చూపిస్తాం" అని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో తాడేపల్లిలో సమావేశం అయ్యారు. ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందన్నారు. కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలమని పార్టీ నేతలకు ధైర్యం చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఉప

2లో..

## హైదరాబాద్‌లో మయన్మార్ వాసుల కలకలం

**- నకిలీ పత్రాలతో ఆధార్, పాన్**





**హైదరాబాద్ మీడియా టుడే** హైదరాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో భారత ప్రభుత్వ గుర్తింపు కార్డులు పొందిన మయన్మార్ దేశస్థుల ముఠా గుట్టు రట్టయింది. రాచకొండ ఎస్ఓటీ పోలీసులు మంగళవారం జరిపిన దాడుల్లో మయన్మార్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. వీరు కొన్నేళ్ల క్రితం మయన్మార్ నుంచి అక్రమంగా మన దేశంలోకి ప్రవేశించి, ఇక్కడ తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్లు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మదర్సాలో పనిచేసే కొందరు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తేలింది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మయన్మార్‌కు చెందిన మహ్మద్ అమీన్, ఆయన భార్య మహ్మద్ రుమానా అక్తర్, వారి కుమారుడు మహ్మద్ నయీమ్ 2011 సంవత్సరంలో అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు.

2లో..

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న
# కడప జడ్పీ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి

– మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )



కడప ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి మంగళవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఆయనకు తిరుమల అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దృశ్యాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మైదుకూరు ఉదయం ప్రతినిధితో జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి ముచుటిస్తూ ఏడుకొండల వెంకన్న దర్శనం అద్భుతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు దేశమంతా ప్రజలు సుభిక్షంగా కలిసి ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో కళకళలాడాలని స్వామిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు అలాగే జిల్లా పరిషత్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూసి ఆయా ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు అలాగే తన సొంత మండలం తనను జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులుగా గెలిపించిన బ్రహ్మంగారిమఠం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు తాను పుట్టిన స్వగ్రామం జౌకుపల్లి అని మా గ్రామానికి కూతవేటి దూరములో బ్రహ్మంగారి ప్రియ శిష్యుడైన సిద్ధగురు స్వాముల మఠం ఉన్నదని మండలంలోని ఈ రెండు ప్రాంతాలను అన్ని విదాల అభివృద్ధి జరగేలా చూస్తానని ఆయన ఆకాంక్షించారు తిరుమల స్వామి వారి దర్శనానికి తన ఆత్మీయ సభ్యులతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వెళ్లానని ఆయన పేర్కొన్నారు

## మెట్రో పెంచిన ధరలపై
# 10 శాతం చార్జీల తగ్గింపు



**హైదరాబాద్** నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. కాగా, ఇటీవల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

## తిరుమలలోని 48 అతిథి గృహాల పేర్లు
# మార్పు: టిడి ఈఓ శ్యామలరావు



**అమరావతి** తిరుచానూరు, అమరావతి వెంకటేశ్వర స్వామి..ఒంటిమిట్ట ఆలయంతో పాటు మిగతా ఆలయాలు అభివృద్ధి చేస్తామని ఎపి టిటిడి ఈఓ శ్యామలరావు తెలిపారు. అమరావతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించారు. ఈ ఆలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించారు. ఈఓ శ్యామలరావు, ఆలయాల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలోని 48 అతిథి గృహాల పేర్లు మార్పు జరుగుతుందని అన్నారు. బిగ్, జనతా కాంటీన్స్ కి త్వరలో టెండర్లు పిలుస్తామని, ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలు అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా స్విమ్స్ అభివృద్ధి చేస్తామని, స్విమ్స్ లో 597 పోస్టుల భర్తీ జరుగుతుందని ఈఓ శ్యామలరావు పేర్కొన్నారు

# హైదరాబాద్ నగరం లో మరో అగ్నిప్రమాదం



**హైదరాబాద్** హైదరాబాద్ నగరం లో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

# మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన కార్పొరేటర్ రాగం




**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 20:** ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసాలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి తో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మెషిన్లను పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఇంట్లోనే మైనారిటీ మహిళలకు ఉపాధి కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పద్మారావు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాలు కీలక మలుపు తీసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న నాటి నుంచి ఆరోపిస్తున్న కాళేశ్వరం నిర్మాణంలో విచారణ కీలక టర్న్ తీసుకుంది. కమిషన్ కాల పరిమితి పెంచుతూ నిర్ణయం తీసుకున్న వెంటనే ఇప్పుడు కేసీఆర్కు కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీ చేశారు. కేసీఆర్తో పాటు హరీశ్రావు, ఈటల రాజేందర్ లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. వీరు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును జస్టిస్పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చింది. కాళేశ్వరం విచారణ కీలక మలుపు తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిర్మాణం వ్యవహారంలో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలల పాటు (జూలై 31) వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్ల రూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు బహిరంగంగా విచారించింది కమిషన్. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ ఎంక్వైరీ చేసింది. ఈ ఏడాది పాటు సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిష న్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన ఆధారంగా వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. దీంతో, మాజీ సీఎం కేసీఆర్ ను విచారించాలని కమిషన్ నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటెలకు నోటీసులు పంపించింది. జూన్ 5లోపు వీళ్లు కమిషన్ ముందు హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ నోటీసుల్లో పేర్కొన్నారు. జూన్ 5 లోపు వాళ్లు ఎంచుకున్న తేదీ అయినా లేదా కమిషన్ నిర్ణయించిన తేదీల్లో విచారణ హాజరు కావాల్సిందిగా నోటీసులు పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు కమిషన్ నిర్దేశించిన విధంగా కేసీఆర్ విచారణకు హాజరవుతారా లేక, న్యాయపరంగా అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషిస్తారా అనేది కీలకంగా మారుతోంది. అయితే కేసీఆర్, హరీష్, ఈటెల కు నోటీసుల జారీ తో రాజకీయంగా ఉత్కంఠ పెరుగుతోంది.

# మతానికీ ఆధారం అడుగుతారా.?

దరఖాస్తుదారుడు వక్ఫ్ రిజిస్ట్రేషన్ కోసం ఎప్పటికీ రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉండాల్సిందేనన్నారు. ఇది కేవలం భయాన్ని కలిగించడానికే అన్నారు. ప్రతి మతంలో మత సంస్థలు ఉన్నాయని, మీరు గత 5 సంవత్సరాలుగా దానిని ఆచరిస్తున్నారని నిరూపించమని ఏ మత సంస్థ మిమ్మల్ని అడుగుతుందని ప్రశ్నించారు. మతం యొక్క రుజువును ఎవరు అడుగుతారన్నారు. ఈ చట్టం ప్రకారం వివాదం తలెత్తిన వెంటనే ఆస్తి వక్ఫ్ హోదాను కోల్పోతుందని గుర్తుచేశారు. మతపరమైన చట్టంలో మతాన్ని పునర్నిర్వచించడం ఇదే మొదటిసారి అని మరో పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాజీవ్ ధావన్ తెలిపారు. మనది లౌకిక దేశమని, తన క్లయింట్లలో ఒకరు సిక్కు అని, తాను వక్ఫ్‌కు తోడ్పడాలనుకుంటున్నానని తెలిపారు. వక్ఫ్ గా గుర్తింపు కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు కొత్త చట్టం ప్రకారం ప్రమాణాన్ని నెరవేర్చడానికి ఎవరైనా ఇస్లాంను ఎలా ఆచరిస్తారని సీనియర్ న్యాయవాది హుజెఫా అహ్మది అడిగారు. మీరు రోజుకు ఐదుసార్లు ప్రార్థన చేస్తారా అని తనను అడుగుతారా.? ఆపై ఎవరైనా నేను తాగుతానా అని అడుగుతారని ప్రశ్నించారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణ రేపటికి వాయిదా పడింది.

# ఆరోగ్యకర ప్రపంచం కోసం 3 సూత్రాలు

మందికిపైగా వినియోగించారు. దేశ ప్రజల ఆరోగ్య, బీమా రికార్డులను మేం డిజిటలైజ్ చేశాం" అని మోదీ వివరించారు. సర్వే భవంతు సుఖిన్, సర్వే సంతు నిరామయ, సర్వే భద్రాణి పస్యంతు మా క్శిచిత్ దుఖ్‌భాగ్ భవంతే అనే వేద శ్లోకాన్ని చదివి తన ప్రసంగాన్ని మోదీ ముగించారు. అందరూ సంతోషంగా ఉండాలి. అందరి ఆరోగ్య సమస్యలూ పరిష్కారం కావాలి. అందరికీ సన్మార్గమే కనిపించాలి. ఎవ్వరూ బాధల్లో మిగిలిపోకూడదు అనేది ఆ శ్లోకం సారాంశం.

# గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కమిటీ

జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఇక కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి తరువాత చర్యల పైన నిర్ణయం తీసుకోనున్నారు. ఈ కమిటీ ద్వారా భవిష్యత్తులో ఇటువంటి దారుణ ఘటనలు జరగకుండా తగు చర్యలను తీసుకోవడం, ఆ దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అందరూ భావిస్తున్నారు.అయితే ఈ ఘటనకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు కారణం అని భావిస్తున్నారు.

# పేర్లు రాసిపెట్టుకోండి..

ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని వదిలేస్తున్నారని అన్నారు. కొడితామంటే కొట్టించుకోవాలని జగన్ సలహా ఇచ్చారు. అయితే ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమయం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిద్దామన్నారు. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతామని దేశం విడిచి పారిపోయినా రప్పిస్తామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని అన్నారు. జగన్ 2.0లో కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన కార్యకర్తలకు చెప్పారు.

# హైదరాబాద్‌లో మయన్మార్ వాసుల కలకలం

అనంతరం 2014లో హైదరాబాద్ నగరానికి చేరుకుని, పెద్ద అంబర్‌పేట్ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్నారు. మహ్మద్ అమీన్ స్థానికంగా ఓ బ్యాటరీ దుకాణాన్ని నడుపుతున్నాడు.వారు అక్రమంగా ఆధార్ కార్డులు పొందిన వైనంపై పోలీసులు దృష్టి సారించారు. మదర్సాలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మహ్మద్ హారీస్, అయాజ్‌ల సహాయంతో మహ్మద్ అమీన్ మంచాల గ్రామంలోని మీ–సేవా కేంద్రం ద్వారా ఆధార్ కార్డు సంపాదించినట్లు విచారణలో తేలింది. ఆ తర్వాత, నకిలీ వివాహ ధృవపత్రాన్ని సృష్టించి, దాని ఆధారంగా తన భార్య రుమానా అక్తర్‌కు కూడా ఆధార్ కార్డు ఇప్పించాడు. ఇక వీరి కుమారుడైన నయీమ్‌కు, మయన్మార్ నుంచే అక్రమంగా వచ్చి బాలాపూర్‌లో స్థిరపడిన షోయబ్ మాలిక్ అనే వ్యక్తి నకిలీ పత్రాలతో ఆధార్ కార్డు వచ్చేలా చేశాడు. ఈ కుటుంబం తప్పుడు పత్రాలను సమర్పించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు పొందిన వ్యవహారంపై పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన రాచకొండ ఎస్ఓటీ పోలీసులు వారిని అరెస్టు చేశారు. వారి నుంచి నకిలీ ఆధార్ కార్డులతో పాటు, వాటి ఆధారంగా పొందిన పాన్ కార్డులు, గ్యాస్ బుక్‌లు, బ్యాంకు ఖాతాలు, పాస్‌బుక్‌లు వంటి ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరికి సహకరించిన అయాజ్, షోయబ్ మాలిక్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పోలీసులు వివరించారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో పునర్వ్యవస్థీకరణకు నూతన కార్యాచరణ.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,మే 20 ( మీడియా టుడే) :** పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో పునర్వ్యవస్థీకరణకు నూతన కార్యాచరణ సమావేశం నిర్వహించారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్య, రాష్ట్ర పీసీసీ అబ్జర్వర్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు డా. పి. శ్రవణ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ పునర్వ్యవస్థీకరణకు చర్యలు ప్రారంభించామని, స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యమన్నారు.



**1. మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక:** నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పార్టీ అధ్యక్షులుగా సేవలు అందించదలచిన ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. టీపీసీసీ అబ్జర్వర్లు అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. తదనుగుణంగా డీసీసీ అధ్యక్షులు ,స్థానిక శాసనసభ్యుల సిఫారసుల ఆధారంగా నియామక ప్రక్రియను చేపట్టనున్నారు.

**2. ఏ %డ% బి బ్లాక్ అధ్యక్షుల ఎంపిక:** మండలాల్లో ఏ బ్లాక్ ,బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అబ్జర్వర్లు దరఖాస్తులను



పరిశీలించి, అర్హులైనవారికి పీసీసీ ద్వారా అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

**దరఖాస్తు దారులు పాటించాల్సిన నియమాలు:** దరఖాస్తులు టీపీసీసీ నిర్దేశించిన ఫార్మాట్‌లో మాత్రమే స్వీకరించబడతాయని ,ప్రతి దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తప్పనిసరిగా జత చేయల్లలన్నారు. అభ్యర్థులు తమ పూర్తి వ్యక్తిగత వివరాలు, రాజకీయ అనుభవం, సేవా దృక్పథాన్ని స్పష్టంగా పేర్కొనాలని ముఖ్యంగా దరఖాస్తుదారులు తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అనుభవం కలిగివుండాలన్నారు. ఈ ఎన్నిక పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పునర్నిర్మాణానికి, భవిష్యత్ నాయకత్వానికి బీజం వేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల గుప్తనిధుల కలకలం

భయాందోళనలో స్థానికులు, ఘటనా స్థలానికి వెళ్లి విచారించిన పోలీసులు..

ముగ్గురు దుండగులు, ఒక కార్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం..

గుప్తనిధుల తవ్వకాలు ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్టు సమాచారం ...?



**జగిత్యాల మీడియా టుడే - మే 20** జగిత్యాల పట్టణంలోగుప్తనిధుల కోసం ముగ్గురు వ్యక్తులు తవ్వకాలు చేపట్టడం కలకలం రేపింది. పట్టణంలోని గంజ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు ఓ ఇంట్లో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్నారని సమాచారం రావడంతో పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఇంట్లో మెట్ల కింద మూడు ఫీట్ల వరకు తవ్వి పసుపు, కుంకుమ, నిమ్మకాయలు దీపాలు చుసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సదరు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుపుతున్నారు.

# సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు..

- 2014 ఎన్నికలలో నైతికంగా గెలుపు నాదే
- ఇవే చివరి ఎన్నికలు అంటే జీవన్ రెడ్డిని గెలిపించారు
- కాంగ్రెస్ పార్టీలో అత్యధిక సార్లు ఓడిపోయిన జీవన్ రెడ్డి మాత్రమే
- ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ చెరువులు నింపే ప్రయత్నం చేయలేదు
- మీడియా ముఖంగా శీనన్న కొడుకు ను గెలిపించాలి అని చెప్పలేదా..?



**జగిత్యాల మీడియా టుడే - మే 20** జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యే. మూడు సార్లు ఎంపీ గా ఓటమి.. కాంగ్రెస్ పార్టీ లో అత్యధికంగా ఓటమి పాలైనది జీవన్ రెడ్డి. గాంధీ భవన్ లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నాడు..జగిత్యాల అంటేనే నేను అంటే గతం లో పని చేసిన ఎమ్మెల్యేలు.. నేను ఏమి చేయలేదా.రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించాను.ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్.. చెరువులను నింపే ప్రయత్నంచేయలేదు.భూస్వాములు అని సంబోధిస్తున్నారు.. మేం ఏ అరాచకాలు చేయలేదు.మమ్మల్ని ఎవరూ చంపలేదు.. మేం ఊరు విడిచి వెళ్ళలేదు.మీడియా ముఖంగా శ్రీనన్న కొడుకు బిజెపి అభ్యర్థి అరవింద్ కు ఓటు వేయాలని చెప్పలేదా. 2014 లో నైతికంగా గెలుపు నాదే. ఏ నాడు అధికారం కోసం పాకులడలేదు.ఇదే చివరి సారి అని చేపితే గెలిపించారు. 2018 లో ప్రజలు నన్ను కుటుంబ సభ్యుడిగా అనుకుని భారీ మెజార్టీ తో గెలిపించారు.జెఎన్టీయూ నాచుపల్లి గుట్టలో.. న్యాక్ టిఆర్ నగర్ గుట్టల్లో పెట్టిండ్లు. సరైన రోడ్లు కూడా లేవు. నేను కాపాడిన అని చెబుతున్నారుభూములు ఏం కాపాడారో చెప్పాలి . సేవ చేసే కుటుంబం నుండి వచ్చాను.. ఎవరు ఏ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డి ని ఓడగొట్టారు.. నన్ను గెలిపించారు.జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియా లో అనుచిత వాక్యాలు చేస్తున్నారు.నేను అలాంటివి సహించను.సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు.. ప్రజలు ఒప్పుకోరు.ఎమ్మెల్యే గా ఓడిపోయిన కూడా ఎంపీ ఎన్నికల్లో ఓటమి పాలైనారు.. రాష్ట్ర, దేశ అభివృద్ధికి సలహాలు ఇవ్వండి.. హుందా తనం కోల్పోవద్దు.. ఈ సమావేశంలోఅబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గిరినాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, గుర్రాల రాజేందర్ రెడ్డి,నక్కల రవీందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ లను అప్పగించిన సిఐ. సత్యనారాయణ గౌడ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 20 :** ఆర్మూర్ పట్టణ పరిధిలో పలుచోట్ల దొంగతనానికి గురి అయిన ఐదు సెల్ ఫోన్ లను సి. ఈ. ఐ. ఆర్. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్ మంగళవారం ఐదుగురు బాధితులకు సెల్ ఫోన్ లను అప్పగించారు. గతంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఫిర్యాదుదారులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక దృష్టి పెట్టి పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలుపుతూ ఇంతకుముందు ఎన్నో సెల్ ఫోన్ లు పోయినప్పటికీ ఇప్పటివరకు ఏ అధికారి కూడా స్పందించలేదని బాధితులు అన్నారు. ఇటువంటి అధికారులు ఉన్నంతవరకు ప్రజలకు ప్రతి ఒక్క విషయంలో సహాయపడతారని అన్నారు. సెల్ ఫోన్ లను అప్పగించినందుకు బాధితులు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్ ను కృతజ్ఞతలు తెలియజేశారు.

# డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే పాయం భూమి పూజ.



**మణుగూరు,మే 20 ( మీడియా టుడే) :**మణుగూరు కేంద్రం,మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం నుండి బాపనగుంట వరకు 35 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు 35 లక్షలు ఖర్చు చేసి సైడ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నామని, డ్రైనేజీ పనులను నాణ్యతతో నిర్మించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.మున్సిపాలిటీలో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ సత్య,మండల అధ్యక్షులు పిరినకి నవీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

**- జిల్లా రవాణా అధికారి వెంకటరమణ**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు ,మే 20(మీడియా టుడే):** డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఎక్కించుకోవాలని జిల్లా రవాణా అధికారి వెంకటరమణ అన్నారు.మంగళవారం నాడు జిల్లా రవాణా కార్యాలయంలో వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యాన్ని పరీక్ష చేయించుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనం నడపరాదని,విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు విద్యార్థుల పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు.అనంతరం స్కూల్ బస్సులు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

# జోరుగా జీరో దందా...

# నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దోపిడీ.

- జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇసుక తవ్వకాలు పరిశీలిస్తాం.
- ప్రభుత్వాలు మారిన,ఎమ్మెల్యేలు మారినా అతనే కాంట్రాక్టర్.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య.



**పినపాక నియోజకవర్గం,మే 20 ( మీడియా టుడే) :** మణుగూరు సబ్ డివిజన్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దోపిడి నడుస్తుందని, గోదావరి మధ్యలో ఇసుక తోడడం కారణంగా పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.మంగళవారం స్థానిక శ్రామిక భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం గిరిజనల పట్టా భూములలో పేరుకుపోయిన ఇసుకను, గిరిజనుల అనుమతితో తవ్వకాలు నిర్వహించాలి దానిలో భాగంగానే ఇసుక సొసైటీల పేరుతో ఇసుక తవ్వకాలు నిర్వహించాలి కానీ దీనికి విరుద్ధంగా ఇసుక తవ్వకాలు గోదావరి మధ్యలో నిర్వహించడం పర్యావరణాన్ని ఉల్లంఘంచడమేనని అన్నారు.నిబంధనల ప్రకారం రెండు మీటర్ల లోతు వరకే ఇసుక తవ్వకాలు జరపాలి కానీ భారీ యంత్రాలతో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని దీని కారణంగా పర్యావరణం తీవ్ర ముప్పు ఏర్పడి భూగర్భజాలాలు అడుగంటుతున్నాయన్నారు.ఒకే బిల్లుపై అనేక లారీల ఇసుకను తరలిస్తున్నారని,జీరో దంద వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారని అన్నారు.స్వలాభం కోసం రైజింగ్ కాంట్రాక్టర్లు ఎలాంటి అమరికలు లేకుండా కలిసిమెలిసి ఉండే గిరిజన గ్రామాలలో ఇసుక సొసైటీల పేరుతో అలజడి సృష్టిస్తున్నారని అన్నారు.అనేక సంవత్సరాలుగా మణుగూరు సబ్ డివిజన్ లో ఒకే కాంట్రాక్టర్ ఇసుక దందా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన,ఎమ్మెల్యేలు మారిన అతనే రైజింగ్ కాంట్రాక్టర్ గా చలామణి అవుతున్నాడన్నారు.కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహిస్తూ గిరిజన సొసైటీలకు తప్పుడు లెక్కలు చూపిస్తూ మోసం పాల్పడుతున్నారని ,గిరిజన సొసైటీలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇసుక తవ్వకాలను పరిశీలించి కలెక్టర్ కు జిల్లా అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు, మడి నరసింహారావు,పిట్టల నాగమణి ,కుంజా రాజు ,సున్నం మల్లేష్ ,కోంద్రు గౌరీ, ఖతిజా బేగం, సంకినేని వెంకటరావు, కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన సదస్సు

**-ఎంవిఐ. వివేకానంద రెడ్డి, ఏసిపి. వెంకటేశ్వర్ రెడ్డి**






**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 20 :** ఆర్మూర్ పట్టణంలో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో పట్టణంలోని పెర్కిట్ లో గల సిటీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, విశిష్ట అథితులుగా రోడ్డు రవాణ శాఖా అధికారి వివేకానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఏసీపీ. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడపాలని ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని పిలుపు నిచ్చారు. అదేవిదంగా ఆటోలు నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిభందనలు పాటించాలని విజ్ఞప్తి చేసారు. అనంతరం రోడ్డు రవాణ శాఖా అధికారి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్యం కూడా ఒక కారణమని, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ అనుసరించాలని, వాహనాల నడిపే సమయములో నిర్లక్ష్యంగా ఉండవద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మోటారు వాహన చట్టం గురించి ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యముతోనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం రోడ్డు రవాణ శాఖా అధికారి వివేకానంద రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారందరిచేత ట్రాఫిక్ నిభందనలు పాటించే విదంగా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమములో భాగంగా అథితులకు సంస్థ సభ్యులు పూల మాల శాలువాతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ యూనియన్ సభ్యులకు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తులసి పట్వారి ప్రాజెక్ట్ చైర్మన్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపి కృష్ణ, ఎస్ జి. శ్రీకాంత్, కోశాధికారి గౌనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శులు డా. బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, మీర శ్రావణ్, మక్కల సాయినాథ్, గోక శరత్, నరేశ్ సభ్యులు బొగ గిరీష్, మహేష్, విష్ణు, చైతన్య, రాకెష్, బబ్లు, పెర్కిట్ ఆటో యూనియన్ సభ్యులు, ఐచర్ లారీ అసోసియేషన్ సభ్యులు, మినీ గూడ్స్ యూనియన్ సభ్యులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీల అభివృద్దే పోలీసుల ప్రధాన లక్ష్యం.

- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్.
- కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఏఎస్పీ.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు ,మే 20 (మీడియా టుడే):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలం లోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన చెన్నాపురంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ పాల్గొన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులతో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు, చిన్న పిల్లలకు దుస్తులతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ, నర్సిరెడ్డి, సిఆర్పిఎఫ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలి

**- మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి**



**మంథని** ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి కోరారు.. ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలలో భాగంగా మండల స్థాయి వేసవి శిక్షణ కార్యక్రమం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణలలో బోధనాభ్యాసన ప్రక్రియలు విషయావగాహన ల పై కేంద్రీకరిస్తూ అనేక అంశాలు తెలియజేయబడతాయని, వాటన్నింటినీ సమగ్రంగా అవగాహన చేసుకుని రాబోయే విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులంతా అమలుపరచాలని కోరారు. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలపై రిసోర్స్ పర్సన్ లు బోధన అభ్యసన ప్రక్రియలపై, మూల్యాంకనంపై శిక్షణ అందించుచున్నారు. పై నాలుగు విషయాలకు తోడు పేరెంట్ టీచర్ మీటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, గ్రంథాలయం తదితర ఇతర విషయాల మీద కూడా శిక్షణా అందించబడుతుంది. మంథని మండలంలో మొత్తం 43 ప్రాథమిక మరియు 9 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా, వాటిలో 91 ఎస్జీటీలు పనిచేయుచున్నారు. ప్రాథమిక స్థాయిలోని ఈ ఉపాధ్యాయులందరూ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా ఎర్రం రమేష్, ఈర్ల రమేష్ , లోకే రాజ్ పవన్, బి చంద్రశేఖర్, ఎన్ లక్ష్మయ్య, కే లక్ష్మణ్ , బి కిషోర్, ఎం రాము, సి ఆర్ పి లు టి మల్లన్న, కే సుప్రజ, ఎం రాధిక,, ఏ స్వప్న పాల్గొన్నారు.

# ఆరవ రోజు అదే జోరు..

**- కాళేశ్వరంకు పోటెత్తిన పుష్కర భక్తులు.**



**జయశంకర్ భూపాలపల్లి** కాళేశ్వర నివాసోవా,కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం" అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. ఆరవ రోజు మంగళవారం కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పునీతులై నీరాజనాలు అర్పిస్తున్నారు. 6వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

**ఆరవ రోజు...**

పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రదాయాలను కొనసాగించే వారు. పుష్కర నది తీరంలో 6వ రోజున ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం చేయాలని పురణాలు వివరించాయి. ఈ రోజు పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి. 6వ రోజైన మంగళవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు.

# కేయూలో ఉద్రిక్తత

**వరంగల్** కాకతీయ యూనివర్సిటీలో ఉద్రిక్తత నెలకొంది. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు విద్యార్థులు మరోసారి ఆందోళనకు దిగారు. సోమవారం అర్ధరాత్రి ఫస్ట్ గేటు ముందు విద్యార్థులు ఆందోళన చేసారు. పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేసారు. పోటీ పరీక్షలు ఉండడంతో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతున్నారు. ఈ నేపద్యంలో పోలీసులు,విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. పోలీసులు విద్యార్థినిలను అదుపులోకి తీసుకున్నారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు.

# వేములవాడ టూ ముంబై

**- ఏసి ఆర్టీసీ బస్సు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**- తెలుగువారి సౌకర్యం ప్రతి పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు**

వేములవాడ ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ నుంచి ముంబైకి ఆర్టీసీ ఏసీ బస్సును ఏర్పాటు చేసింది. బస్సును రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ముంబైలో ఉన్న తెలుగువారి కోరిక మేరకు వేములవాడ నుండి ముంబై-వర్లీ రెగ్యులర్ సర్వీస్ ఏసీ స్లీపర్ కోచ్ బస్సును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఆది శ్రీనివాస్ తో కలిసి బస్సును ప్రారంభించిన మంత్రి పొన్నం ముంబై లో ఉన్న తెలుగువారి విజ్ఞప్తి మేరకు వేములవాడ నుండి ముంబై కి బస్సును ప్రారంభించామని తెలిపారు.

ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాదు ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ఏసీ బస్సు ఏర్పాటు చేస్తున్న అని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూనే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే పాల్గొన్నారు.

# పెళ్లింట విషాదం

**- విద్యుత్ షాక్ తో వరుడు మృతి**



**మహబూబాబాద్** బయ్యారం మండలంకోడిపుంజుల తండా గ్రామంలో పెళ్లి ఇంట్లో విషాదం నెలకొంది. పెళ్లి జరిగిన 48 గంటల్లో నవ వరుడు ఇస్లావత్ నరేష్ (25) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. విద్యుత్ మోటార్ ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెకందాడు. నవ వరుడు మృతి తో నవవధువు జాహ్నవి ప్రియ షాక్ కు గురై అస్వస్థతో ఆసుపత్రిలో చేరింది. వివాహ విందులో బంధు మిత్రుల రోదనలు మిన్నంటాయి.

# పాము కాటుకు చిన్నారి మృతి

**రాజన్న సిరిసిల్ల** తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ లో పాముకాటుకు గురైన నాలుగేళ్ల చిన్నారి స్నేహాన్సి మృతి చెందింది.ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది.చిన్నలింగాపూర్ లో బంధువుల ఇంటికి స్నేహాన్సి కుటుంబం వచ్చింది. స్నేహాన్సి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కామారెడ్డి జిల్లాకు చెందిన కృష్ణయ్య లలిత దంపతులకు ఇద్దరు కూతుళ్ళు స్నెహాన్సి(04), శ్రీజ(02).

# ధర్మారంలో ఉద్రిక్తత

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల ప్రతిసవాళ్లు**

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా ధర్మారంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లతో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. బహిరంగ చర్చకు సవాల్ ఇరు పార్టీల నేతలు విసురుకున్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు భారీగా మోహరించాయి. పరస్పర నినాదాలు, ఆరోపణలతో ఇరు పార్టీల నాయకులు రహదారి పైకి వచ్చారు. పరస్పర నినాదాలతో తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఇరువర్గాలను సముదాయించి చెదరగొట్టారు.గత కొద్ది రోజులుగా అభివృద్ధి పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మధ్య పరస్పర విమర్శలు నడుస్తోన్న విషయం తెలిసిందే.పదేళ్లలో బిఆర్ఎస్ ఎంత అభివృద్ధి చేసింది.ఏడాదిన్నరలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటనే విషయంపై బహిరంగ చర్చకు ఇరు పార్టీలు సవాల్ విసుకుకున్నాయి.

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు

**- జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు:**

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట** పశువుల రవాణా విషయంలో వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. 24లే7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు వాలిడ్ డాక్యుమెంట్స్, ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు.పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ సీజ్ చేస్తామన్నారు.**జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వివరాలు:** రంగదాంపల్లి ఎక్స్ రోడ్, సిద్దిపేట రూరల్ పిఎస్ చౌరస్తా, అనంతసాగర్, అక్బర్ పేట ఎక్స్ రోడ్, అనభేరి చెక్పోస్ట్ హుస్నాబాద్,

# గుల్జార్ హౌస్ ఘటన కలచివేసింది

## ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్** ఎస్ఎస్సి కన్వెన్షన్ హాల్లో పాతబస్తీ గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదంలో మరణించిన మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభకు ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్ హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... చార్మినార్, గుల్జర్ హౌస్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి 17 మంది చనిపోవడం యావత్ సమాజాన్ని కలిచివేసింది. అగ్నిప్రమాదం ఏ సమయంలో జరిగింది, ఎన్ని గంటలకు ఫోన్ వెళ్ళింది, ఏ టైం కు రెస్క్యూ సిబ్బంది వచ్చారు అనే దానిపై ముఖ్యమంత్రి గారిని రాజకీయాలకు, వివక్షకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాను. చార్మినార్, బేగంబజార్, ఓల్డ్ సిటీలో నిర్మాణాలు ఎప్పుడో కట్టినవి కాబట్టి ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా ఉండాలంటే ఒక సమగ్రమైన ప్రణాళిక చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితుల్ని ఎస్సెట్ చేసి ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాను. ఫైర్ డిపార్ట్మెంట్, వైద్య సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నాను. ఒకటే కుటుంబంలో 17 మంది చనిపోవడం అనేది చాలా బాధాకరం. ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సంఘటనలు, దుఃఖాలు మరొకరికి రాకూడదు అంటే ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నానని అన్నారు.

# 'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు

**అమరావతి** 'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు 75 ఏళ్ల జీవిత ప్రస్థానాన్ని గురించి వివరిస్తూ ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి డి.రాజేష్ కుమార్, రీచ్ ఎయిట్స్ ఈటీ డ సీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డీ.ఏ.రాజు సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించారు. దీనిని సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో సీఎం చంద్రబాబు జీవితాంశాలు, విజన్, విజయ సూత్రాలు, అభివృద్ధి విధానాలు వంటి వివిధ అంశాలను గురించి పొందు పరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో వీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బన్ బాబు తదితరులు ఉన్నారు.

# శ్రీధర్ బాబును భర్తరఫ్ చేయాలి

**హైదరాబాద్** దళిత ఎంపీని అవమానించేలా వ్యవహరించిన మంత్రి శ్రీధర్ బాబును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని పలు మాల సంఘాలు హైదరాబాద్ లో ఆందోళనకు దిగాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ... ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. కాళేశ్వరం వద్ద సరస్వతి నది పుష్కరాల్లో... పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ప్రోటోకాల్ పాటించకుండా వివక్ష చూపారని అల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాజ్ ఉస్తాద్ మండిపడ్డారు. స్థానిక ఎంపీ అయినా.. ప్రోటోకాల్ పాటించకుండా అవమానించారన్ని ఇదేమిటని ప్రశ్నించిన దళిత కార్యకర్తలను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. పుష్కరాల్లో దళిత ఎంపీని కావాలనే అవమానించేలా చేశారన్నారు. ఫ్లెక్సీల్లోనూ ఎంపీ ఫొటో లేకుండా చేశారని,...యువకుడు రాజకీయంగా జిల్లాలో ఎదుగుతున్నాడని ఓర్వలేక స్థానిక మంత్రి శ్రీధర్ బాబు ఇదంతా చేస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే ముఖ్యమంత్రితో పాటు అధికారులు 48గంటల్లో స్పందించాలని... లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# స్టీల్ ప్లాంట్ కార్మికుల అందోళన

**విశాఖపట్నం** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని కాంట్రాక్ట్ కార్మికులను ఒక్కసారి తొలగించడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నగరంలో అఖిల పక్ష కార్మిక,ప్రజా సంఘాల జేఏసీ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు.స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కార్మికుల పక్షాన అన్యాయంగా వ్యవహరిస్తోందని,తక్షణమే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవింద రెడ్డి

**విశాఖపట్నం** జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను జేసీ మయూర్ అశోక్ అందజేశారు. 64వ వార్డు కార్పొరేటర్ అయిన గోవింద రెడ్డి ఎన్నికను జేసీ మయూర్ అశోక్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, మేయర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద్ రాజు రెడ్డిని అధిష్టానం నిర్ణయించిందని, కూటమి పాలనలో మంచి పరిపాలనను ప్రజలు చూస్తారని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు. గత నాలుగేళ్ళుగా వైసీపీ వాళ్ళు జీవీఎంసీని దోచుకుని దాచుకున్నారని, ఇప్పుడే నిజమైన ప్రజా పాలన అందుతోందన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ కూటమి పక్షం వ్యక్తులు కావడంతో మంచి పాలన అందిస్తారన్నారు.

# ప్రకాశం పంతులును ఆదర్శంగా తీసుకోవాలి

**ఒంగోలు** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మనందరం ముందుకు సాగాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతి ని పురస్కరించుకుని ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్, జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ, దేశస్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశాభివృద్ధిలో టంగుటూరి ప్రకాశం పంతులు పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేద్దామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ, ధైర్యసాహసాలకు ప్రతీక టంగుటూరి అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. రాజకీయాలలో వారు నెలకొల్పిన విలువలు మనకు ఆదర్శమన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం మనకు ఆదర్శమన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ త్యాగం చేసి దేశ స్వాతంత్ర్యంలో పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు.

# సిద్దిపేట జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగు

**- 27 కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ -2023 సెక్షన్ అమలు:**

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 22-05-2025 నుండి 29-05-2025 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 27 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ -2023 సెక్షన్ విదించనైనది, 22-05-2025 నుండి 29-05-2025 వరకు ఉదయం 700 నుండి సాయంత్రం 7:00 వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టు దిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్ లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పని సరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

# కాశింత వర్షం వస్తే ఆ రోడ్లు బురదమయమే




రెండు రోజుల క్రితం కురిసిన కాసింత వర్షానికి పురపాలక పట్టణమైన మైదుకూరులో చాలా రోడ్లు బురద బురదమయమై పాదచారులు సైతం నడవలేని స్థితికి ఆ రోడ్లు తయారై నాయి పట్టణంలోని పదో వార్డు కు చెందిన ఆ రోడ్డు దుస్థితి మరి అత్వాన్నంగా తయారైందని ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలకులు మారుతున్నారు కానీ ఈ రోడ్డును మాత్రం బాగు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ నాయకులకు అనేకసార్లు ఈ రోడ్డు విషయం తెలియజేసిన తమకేమాత్రం పట్టనట్లు చూస్తాం చేస్తాం అని చెబుతున్నారు తప్ప ఈ రోడ్డు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని పదవ వార్డ్ లో నివసిస్తున్న ప్రజలు తెలియజేస్తున్నారు పదో వార్డు నుంచి పాతూరు తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఈ దారి వెంటే వెళ్లాల్సి ఉంది నిత్యము అనేక వాహనాలు వస్తూ పోతుంటాయి అయితే చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్లు నిండా నీరు నిలవడంతో పాటు గుంతల మయంగా మారిపోతుందని వాహనాల రాకపోకల వల్ల గుంతల్లో ఉన్న మురికి నీరు కూడా తమ ఇళ్లల్లో సైతం చిపడుతోందని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మోటర్ బైక్లు సైకిలలో వర్షం వచ్చినప్పుడు వెళ్లాలంటే ఈ రోడ్లు వెంట నిత్యం ఎవరో ఒకరు కింద పడిపోతుంటారని అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పదవ వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పాలకపక్ష పార్టీ నాయకులు స్పందించి ఈ రోడ్డును బాగు చేసి కారు రోడ్డుగా గాని సిమెంట్ రోడ్ అయినా వేయాలని పదో వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## సీఎం రేవంత్ రెడ్డిపై

# మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఫైర్

సాగర్ హాలియా లోని తన నివాసంలో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మీడియాతో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి రాజ్యమేలుతుందని, అన్నం పెట్టే రైతన్నను పక్కకు పెట్టి అందాల పోటీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు నోముల భగత్.సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్ ఆనవాళ్లను తుడిపేస్తానని నేడు ప్రపంచ సుందరిమణులకు కెసిఆర్ నిర్మించిన అద్భుత కట్టడాలైన బుద్ధవనం, యాదాద్రి, సెక్రటేరియ ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.అనంతరం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డినీ కూడా విమర్శించారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఆంధ్ర నుంచి తెలంగాణకు వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వాలయానికి గండి కొడుతున్న అక్రమార్కుల్లో తన సామాజిక వర్గానికి చెందిన పెద్దలను పక్కకు పెట్టి బలహీన వర్గాలకు చెందిన వారిపైనే కేసులు చేయడం విడ్డూరమని ధాన్యం కొనుగోలులో పూర్తి విచారణ జరిపించి నిజమైన అక్రమార్కులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతుల పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# నాటు పడవ బోల్తా..ఒకరు గల్లంతు

**కాకినాడ** యు.కొత్తపల్లి మండలం, ఉప్పాడ తీరంలో నాటు పడవ బోల్తా పడింది. ఉప్పాడ తీరం నుండి ముగ్గురు వ్యక్తులు నాటు పడవ పై సముద్రం మధ్యలో ఉన్న హోప్ హైలాండ్ కు వెళుండగా కెరటాల తాకిడికి పడవ బోల్తా పడింది. ఇద్దరు వ్యక్తులు ఈదుకుంటూ సురక్షితంగా హోప్ ఐలాండ్ చేరుకున్నారు. ఈ ప్రమాదంలో మెరుగు శ్యామ్(20) అనే యువకుడు గల్లంతు అయ్యాడు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పుష్కరాల్లో సరస్వతి నవరత్నమాల

# హారతి నేటినుండి ప్రత్యక్ష ప్రసారం

**హైదరాబాద్ :** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉన్న సరస్వతి నవరత్నమాల హారతి ఘట్టాన్ని ప్రతీ రోజూ ప్రత్యక్ష ప్రసారం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాలమేరకు నేటి నుండి ఈ హారతికార్యక్రమాన్ని లైవ్ కవరేజి చేస్తారు. ప్రతీ రోజు సాయంత్రం నిర్వహించే సరస్వతి హారతిని ఇవ్వడానికి, కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితులను ప్రత్యేకంగా ప్రభుత్వం పిలిపించింది. దాదాపు అరగంట పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను ఇస్తారు. సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో తొమ్మిది హారతులు ఓంకార హారతి..సర్వ దోష నివారిణి నాగ హారతి – సర్పదోషాని పోగొట్టి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది పంచ హారతి – దీర్ఘాయుష్షుకు సూర్య హారతి రోగాలను మాపి ఆరోగ్యాన్ని ఇస్తుంది. చంద్ర హారతి – పాడి పంటలను, మన: శాంతినిస్తుంది. నంది హారతి – ధర్మ బుద్ధిని, శక్తిని, విద్య బుద్ధినిస్తుంది. సింహ హారతి. నాయకత్వాన్ని ధైర్యాన్నిస్తుంది. కుంభ హారతి –సంపదను ఇచ్చి, కోటి సుఖాలను అందిస్తుంది. నక్షత్ర హారతి – నిర్మలమైన మనస్సును, కీర్తిని అందిస్తుంది.

## ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు..

# పలువురికి గాయాలు



**భీమడోలు** కూలీలను తీసుకువెళుతున్న ఆటోను రోడ్డు ప్రక్కన నిలుపుదల చేసి వారిని దింపుతున్న సమయంలో శ్రీకర ట్రావెల్స్కు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఈ ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిమందికి స్వల్ప గాయాలు కాగా నలుగురికి గాయాలయ్యాయి. వెంటనే 108 సిబ్బంది క్షతగాత్రులను భీమడోలు పిహెచ్సికి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భీమడోలు సిఐ విల్సన్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# కన్న కూతురిని కడతేర్చిన కసాయి తల్లి



**నాగర్ కర్నూలు** ఏడేళ్ల కన్న కూతురిని తల్లి గొంతు నులిమి చంపి, నీటి గుంతలో పడేసి హత్య చేసింది. సదరు మహిళ గతంలో భర్తను కూడా హత్య చేసింది. నాగర్కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ గతంలో తన భర్తను హత్య చేయగా, ఇప్పుడు తన కూతురు నందిని (7) ని కూడా గొంతు నులిమి చంపి, నీటి గుంటలో పడేసి హత్య చేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి మహానాడు

# నిర్వాహకుల కమిటీ ఏర్పాటు

**కమాన్ పూర్** తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వాకుల కమిటీలను ప్రకటించడం జరిగినది... తెలుగుదేశం ఈ నెల 27 28 29 నాడు కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు.. టిఎన్ఎస్ఎఫ్ పెద్దపెల్లి పార్లమెంట్ ఎండి వాజిద్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నుండి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ కి మహానాడు కమిటీల్లో రవాణా కమిటీలో సభ్యుడిగా నియమించడం జరిగింది.

మరియు మాజీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్ల పల్లి రవీందర్ ని రక్తదానం మెడికల్ క్యాంప్ కమిటీలో సభ్యుడిగా నియమించడం జరిగినది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి. ధన్యవాదాలు. రాష్ట్ర నాయకత్వానికి వారి నియమకానికి సహకరించిన ఒకరికి టిఎన్ఎస్ఎఫ్ కమిటీ ద్వారా. వారికిధన్యవాదాలు తెలియజేశారు. తెలియజేస్తున్నాను తెలుగుదేశం పార్టీలో ప్రాథమిక యువతకే దక్కుతుందని ఇదొక నిదర్శనం రాబోయే కాలంలో మరింత యువతకు బాధ్యతలు వస్తాయని..భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సతీష్.వెంకటేష్. అజయ్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**– యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి**

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా,పుల్లయ్య పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల మహాసభను విజయవంతం చేయాలి:చల్ల హరిశంకర్




**కరీంనగర్** ఆటో ఆకలి కేకల మహాసభ పోస్టర్ ను తన కార్యాలయంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ... ఈ నెల 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర ఆటో కార్మికుల మహాసభ జరుగుతుందన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మద్దుల రాజేందర్, ఉపాధ్యక్షులు రాంగోపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ, బీఆర్ఎస్ 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, దాసరి ప్రభాకర్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## సరస్వతి నవరత్నమాల

# హారతి నేటి నుంచి ప్రత్యక్ష ప్రసారం

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి ఘట్టాన్ని భక్తులు వీక్షించడానికి అనువుగా మంగళవారం నుండి ప్రతీ రోజూ ప్రత్యక్ష ప్రసారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండి ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ప్రతీ రోజు సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతిని ఇవ్వడానికి, కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితులను ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 45 నిమిషాల పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను కాశీ పండితులు ఇవ్వనున్నారు.సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో తొమ్మిది హారతులు **ఓంకార హారతి..** సర్వ దోష నివారిణి నాగ హారతి – సర్పదోషాన్ని పోగొట్టి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. పంచ హారతి – దీర్ఘాయుష్షుకు, సూర్య హారతి రోగాలను మాపి ఆరోగ్యాన్ని ఇస్తుంది. చంద్ర హారతి – పాడి పంటలను, మన: శాంతినిస్తుంది. నంది హారతి – ధర్మ బుద్ధిని, శక్తిని, విద్య బుద్ధినిస్తుంది. సింహ హారతి–– నాయకత్వాన్ని ధైర్యాన్నిస్తుంది. కుంభ హారతి –సంపదను ఇచ్చి, కోటి సుఖాలను అందిస్తుంది.నక్షత్ర హారతి – నిర్మలమైన మనస్సును, కీర్తిని అందిస్తుంది.

# ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్.

**– ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు**

**గోదావరిఖని** రామగుండం బి– పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు.సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ అభినందనీయం

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సప్తగిరి కాలనీలోని కేజీబీవీలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నుండి సుమారు 100 మంది విద్యార్థినులకు ఈనెల ఆరవ తేదీ నుండి శిక్షణ ఇచ్చామని అన్నారు. సంగీతం, నృత్య ప్రదర్శన, పెయింటింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, ఆర్ట్ క్రాఫ్ట్ వంటి వాటిల్లో కేజీబీవి విద్యార్థినిలు శిక్షణ పొందారని తెలిపారు. 15 రోజులపాటు వీరంతా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆయా రంగాలలో అద్భుత ఫలితాలు చాటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్లో టాపర్లుగా నిలిచిన కేజీబీవీ విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కేజీబీవీ విద్యార్థుల యోగ,నృత్యం, ఆర్ట్ క్రాఫ్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

## ఏర్పాట్లను సమీక్షించిన

# జిల్లా కలెక్టర్, ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే మంగళవారం కాళేశ్వరం లోని సరస్వతి ఘాట్, తాత్కాలిక బస్ స్టాండ్, వైద్య కేంద్రాలు మరియు త్రివేణి సంగమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. మరిన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరస్వతి ఘాట్ వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలిగించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించి శుభ్రతను కొనసాగించాలని డిపిఓను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ పరిసర ప్రాంతాల్లో బ్యాటరీ వాహనాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. తాత్కాలిక బస్ స్టాండ్ ప్రాంతంలో అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే భక్తుల కోసం షటిల్ బస్సులు,మహిళల కోసం ప్రత్యేక షీ రూములు ఏర్పాటు చేశామని, చలి వేంద్రాలు పెంచాలని సూచించారు.

త్రివేణి సంగమం వద్ద ఏర్పాట్లు బోటు సౌకర్యాలపైనా సమీక్ష చేసి, భద్రతా చర్యలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. అనతరం బోటులో ప్రయాణించి త్రివేణి సంగమంలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన బారికేడింగ్, గజ ఈత గాళ్ళు, బోట్లు, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సేవలు పరిశీలించారు. 40 మంది గజ ఈతగాళ్ళు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులు బారి కేడింగ్ దాటి వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. త్రివేణి సంగమంలో భక్తులు నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే పుష్కర స్నానాలు ఆచరించాలని, బారి కేడింగ్ పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్య శాఖ అధికారి విజయ కుమార్, ఎడిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పాత పట్నంలో మినీ మహానాడు

**శ్రీకాకుళం** తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో తన నూతన గృహం వద్ద మినీ మహానాడు కార్యక్రమం చేపట్టారు . తొలుత పార్టీ జెండా కార్యకర్తలతో కలిసి ఎగురవేశారు.

అలాగే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన మరియు పూల మాల వేసి నివాళులు అర్పించారు మినీ మహానాడు సభలో భాగంగా పిల్లలుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సభనుద్దేశించి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా వృద్ధినిచ్చింది.పార్టీకి కార్యకర్తలే బలం,కార్యకర్తలకు,ప్రజలకు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న సంవత్సర కాలంలో 650 కోట్ల రూపాయిలతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.అలాగే నియోజకవర్గం అభివృద్ధి కోసం మనందరం కలసి కృషి చేద్దాం అని తెలియజేశారు.నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభత్వం పొంది ప్రమాదవశాత్తు మరణించినట్లాయితే ఎమ్మెల్యే సొంత నిధులనుండి మామిడి అప్పారావు గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50,000/– రూపాయిలు ప్రమాద బీమా ప్రకటించారు. నియోజకవర్గం స్థాయిలో కార్యకర్తలందరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకం నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను సన్మానించారు.

నియోజకవర్గ స్థాయిలో మండలాల వారిగా పలు అభివృద్ధి కార్యకలాపాలపై తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ముఖ్య నాయుకులు,క్లస్టర్, యూనిట్,బూత్, కె యస్ యస్ సభ్యులు,గ్రామ కమిటీలు, మండల కమిటీలు,నియోజకవర్గ కమిటీలు, అలాగే అనుబంధ కమిటీలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# నేడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం

**– భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ– ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ – నెహ్రూ కుటుంబము నుండి మూడవ వారు) రాజీవ్ గాంధీ. 1984 , అక్టోబరు 31 న తల్లి ఇందిరా మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు.శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు.జీవిత చరిత్ర 1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ – ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైలట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ సంవత్సరంలో ఒక ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. దాంతో ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీని తన రాజకీయవారసునిగా చేయాలని భావించి రాజీవ్‌ను పరిపాలనా వ్యవహారాలలో తనకు తోడుగా వుండమని కోరడం జరిగింది. భార్య సోనియాగాంధీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, తల్లి కోరిక మేరకు రాజీవ్‌గాంధీ రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1984వ సంవత్సరం అక్టోబర్ నెలలో తన అంగరక్షకుల చేత ఇందిరా గాంధీ హత్య గావించబడడంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడంతో చాలాకాలంపాటు రాజకీయాలకు దూరంగా వుండటం, అనుభవం లేకపోవడం వంటి కారణాల వల్ల రాజీవ్‌గాంధీ ఎక్కువ కాలం పరిపాలన సాగించలేడని అందరూ భావించారు. కానీ, వారందరి నమ్మకాలను వమ్ము చేసే విధంగా రాజీవ్ పూర్తికాలం పదవిలో కొనసాగడమేకాక, పరిపాలనా పరంగా పలుమార్పులు తీసుకురావడమేకాక, ఆధునిక రీతికి తగ్గట్లుగా పాలించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు రాజీవ్. భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అత్యంత పిన్నవయస్కునిగా చరిత్ర సృష్టించారు రాజీవ్‌గాంధీ. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పులకనుగుణంగా భారతదేశాన్ని ముందుకు నడిపించిన సమర్థనాయకుడు రాజీవ్‌గాంధీ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ ఆవశ్యకతను, భవిష్యత్తులో అది పోషించబోయే పాత్రను ముందుగానే ఊహించిన రాజీవ్ గాంధీలోని దార్శనికుడు, ఆ రంగానికి ప్రాధన్యమిచ్చాడు. కానీ, 'బోఫోర్స్' కంపెనీ నుండి ఆయుధాలు కొనడంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు రాజీవ్‌గాంధీ ఎదుర్కోవడం వంటి కారణాల వల్ల 1989వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఎదుర్కోవలసి వచ్చింది. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా 'జనతాదళ్' ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ పూర్తికాలం కొనసాగలేకపోయింది. దాంతో 1991వ సంవత్సరం లో మళ్ళీ ఎన్నికలు రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో రాజీవ్ గాంధీకి అనుకూల సూచనలు కనపడ్డాయి. 1991వ సంవత్సరం మే21వ తేదీన తమిళనాడులో 'శ్రీ పెరంబుదూర్' కు ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన రాజీవ్‌గాంధీ సభావేదికవైపుగా వెళుతుండగా, ఎల్.టి.టి.ఈ 'ఆత్మాహుతిదళం' కు చెందిన మహిళ ఆయనకు దండ వేయడానికి వచ్చి బెల్టుబాంబు పేల్చడంతో రాజీవ్‌గాంధీ అక్కడికక్కడే మరణించారు. రాజీవ్ శరీరం ముక్కలు ముక్కలు కాగా, ఆయన కాలిబూటును బట్టి ఆయన శరీరాన్ని గుర్తించవలసి వచ్చింది. అంతకు ముందు రాజీవ్ ప్రధానిగావున్న సమయంలో శ్రీలంకలో ఎల్.టి.టి.ఈ తో పోరాటానికి భారతసైన్యాన్ని పంపడానికి వ్యతిరేకంగా ఎల్.టి.టి.ఈ టైగర్లు యీ విధంగా రాజీవ్‌గాంధీని హత్యచేసి పగ తీర్చుకున్నారు. యావత్ దేశం అభిమానించే రాజీవ్ గాంధీ చనిపోయిన నాటినుండి మే 21న జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించి నిర్వహిస్తున్నారు. తీవ్రవాద చర్యలు రూపుమాపి, దేశప్రజలు సహజీవనంతో మెలగాలన్నది ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్న భావాన్ని ప్రజల్లో కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి వారిచే తీవ్రవాద వ్యతిరేక దినం ప్రతిజ్ఞ చేయిస్తారు.

# నేడు అంతర్జాతీయ టీ దినోత్సవం

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

నిజమే టీని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. చాయ్ ప్రాముఖ్యతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2020 మే 21ని అంతర్జాతీయ టీ దినంగా ప్రకటించింది. సంబంధిత తీర్మానం డిసెంబర్ 21, 2019న ఆమోదించబడింది మరియు ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని కోరింది. ఈ రోజే మూడోవ టీ దినం అయినందున.. టీ ప్రియులందరికీ శుభాకాంక్షలు. వేల సంవత్సరాల క్రితం చైనా దేశంలో పుట్టిన టీ ప్రపంచ మంతా మనుషుల మధ్య అనుబంధానికి, అను సంధానంగా మారింది. అంతటి పేరున్న టీ మంచిదేనని నిపుణులు అంటున్నారు.ఇక టీ చరిత్ర విషయానికి వస్తే.. 15వ శతాబ్దంలో చైనాలో ఒక వైద్యుడు ఆకులను తుంచి ఎండబెట్టి ఒక ప్రత్యేకత ఉష్ణోగ్రతకు వేడి చేసి వేడి నీటిలో నాన బెట్టగా వచ్చిన డికాషన్‌ను వైద్య పరీక్షలో సేవించాడు. డికాషన్ తాగడం వల్ల ఉత్తేజాన్ని పొందాడు. 17వ శతాబ్దంలోకి వచ్చే సరికి ఈస్ట్ ఇండియా కంపెనీ వినిమయ పద్ధతిలో బట్టలు, వెండికి, నల్ల మందుకు బదులుగా టీని చైనా నుంచి దిగుమతి చేసుకునేవారు. 1823లో బ్రిటన్‌కు చెందిన బ్రూస్ సోదరులు అస్సాంలో తేయాకులు కనిపెట్టినప్పుడు భారతదేశంలో టీ ఉత్పాదన మొదలైంది. ప్రస్తుతం అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాషా?ట్రల్లో ఎక్కువగా ఉండగా త్రిపుర, కర్ణాటక, మణిపూర్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా తేయాకు తోటలు ఉన్నాయి. ఇక టీ లో ఎన్నో రకాలు వచ్చాయి. అల్లం, ఇలాచీ, మసాల, దమ్, ఇరానీచాయ్‌లతోపాటు చక్కని ఆరోగ్యం కోసం గ్రీన్ టీ, లెమన్ టీ, బ్లాక్ టీ, మెంతాల్, హెర్బల్ టీ ఇలా చాలానే అందుబాటులోకి వచ్చాయి.

# మహానాడు విజయవంతం చేయాలి

**బద్వేలు** కడపలో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు ఐ కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి పాల్గొన్నారు.కడపలో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇంచార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహానాడు విజయవంతం కోసం శాఖలను ఏర్పాటు చేసి, ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించబడగా, ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమిష్టి కృషి అవసరం. ప్రతి ఏర్పాటును పకడ్బందీగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

# పిల్లలను ప్రోత్సహించాలి

**– గ్రంథాలయ అధికారిని మధు లీల**




**కౌతాళం** తల్లిదండ్రులు వారి పిల్లలు ను పెద్దలపట్ల కుటుంబ గౌరవాలను క్రమశిక్షణ.ఆటపాటపాటల్లో ప్రోత్సహించాలని. కౌతాళం గ్రంథాల అధికారిని మధులీల పేర్కొన్నారు సోమవారం గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పిల్లలను ఆటపాటలతో మరియు చిత్రలేఖనంతో మరియు పుస్తకాలు చదివిపించడంలో వారిని అలరించారు. వారు మాట్లాడుతూ వేసవి సెలవులు చిన్నారులను తల్లితండ్రులు ఆటపాటల్లో అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. పిల్లలను చరవాణి తో సంబంధం లేకుండా గ్రంథాలయాల వైపు మళ్ళించడం మరియు పిల్లలను శ్రద్ధగా బాగోగులు చూసుకోవడం మంచిదని సూచించారు. చిన్నారులు గ్రంథాలయం రావడంతో వారిలో క్రమశిక్షణ బాధ్యత పెరుగుతుందని.సమాజం పట్ల పెద్దలపట్ల గౌరవం పెరుగుతుందని కోరారు.. సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం జూన్ 6 వరకు ఉంటుందని తల్లిదండ్రులు వారి పిల్లలు సద్వినియం చేసుకోవాలని కోరారు.

# కల్తీ విత్తనాలు అరికట్టాలి

**– విత్తనాలు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకోవాలి.**

**– రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి పత్రం.**

**నర్సంపేట** రైతులకు విక్రయించే కల్తీ విత్తనాలు అరికట్టడంతో పాటు మేలు రకమైన విత్తనాలు బ్లాకులో అమ్మే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గము ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈర్ల పైడిమాట్లాడుతూ,ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నదని, రైతులు తమ పంట భూములను సదును చేసి విత్తనాలను విత్తుటకు సిద్ధంగా ఉన్నారన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే ప్రతి సంవత్సరం విత్తన వ్యాపారులు కల్తీ చేసి రైతులను నిలువునా ముంచుతున్నారని,దానికి తోడు ఏ విత్తనములు అయితే మంచి దిగుబడి ఇస్తుందో, ఆ విత్తనాల ప్యాకెట్లను బ్లాక్ మార్కెట్ కు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించి,బ్లాకులో విత్తనాలను అమ్ముతూ, రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నాడు. ప్రధానంగా వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణంతో పాటు నర్సంపేట కేంద్రంగా చేసుకొని దళారీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని తెలిపాడు.దీనికి వ్యవసాయ అధికారులు కూడా సరైన పర్యవేక్షణ కొనసాగించడం లేదన్నాడు.ఆర్డీఓ వెంటనే స్పందించి కల్తీ విత్తనాలు అరికట్టడం తో పాటు బ్లాకులో అమ్మే విత్తన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బోర్ర ఆనంద్,తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్,ఈరెల్లి రామచందర్,బర్ల గౌరయ్య, శివరాత్రి కుమారస్వామి,ఎలకంటి కుమారస్వామి,కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త ఆందోళనలో సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా

**– సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు**



**బద్వేలు** కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓకి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని, రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని ఆలోపు మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తదితర సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని లేనిపక్షంలో జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గంగనపల్లె నాగార్జున,గంప సుబ్బరాయుడు, శివకుమార్,హరి, మున్సిపల్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు ,సత్యరాజు,దేవమ్మ, రామయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ




**నర్సంపేట** కేంద్రంలో బిజెపి మోడీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,లేబర్ కోడులను రద్దు చేయాలని, 20న జరగాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 వ తేదీకి వాయిదా పడినందున మంగళవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం,తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్,శివరాత్రి కుమారస్వామి,బర్ల గౌరయ్య, ఎలకంటి కుమారస్వామి, ఏఐఎఫ్టియు న్యూ నర్సంపేట పట్టణ నాయకులు మంద మల్లయ్య,బొల్లిన రమేష్, సిఐటియు నాయకులు హనుమకొండ శ్రీధర్,బి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లానాయకులు గోనె యువరాజు,కొల్లూరి లక్ష్మీనారాయణ,ఐఎఫ్టియు నాయకులు ఎల కంటి రాజేందర్,కుమార్ ఏఐటీయూసీ నాయకులు గుంపెల్లి మునీశ్వర్,అక్క పెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్ మెంట్



**పెద్దపల్లి** స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 24న ఉదయం 9.30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 15కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఆన్ క్యాంపస్ రిక్రూట్ మేంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ లో ఉద్యోగ నియామకాలు చేపడతారని. తమ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ ఉత్తరులైన 2022 , 2023, 2024 విద్యార్థులు ప్రస్తుతం చివరి సంవత్సరం 2024–25 ఇంజనీరింగ్, ఎంబీఏ చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని పేర్కొన్నారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కు హాజరయ్యేవారు 6 సెట్ల ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలన్నారు. తమ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. దీనిని అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ కళాశాల స్థాపించిన నాటి నుండి ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు ఉపయోగంగా మారిందన్నారు. తమ కళాశాల అటానమస్ హోదా పొంది రానున్న కాలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విలువలతో కూడిన విద్యను అందించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం .గణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి ,హెచ్ ఓడిలు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, పద్మిని, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ రామ్మోహన్ , చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త పెండ్యాల ను అభినందించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# లారీ యజమానులు పెద్ద ఎత్తున టోల్ ప్లాజా వద్ద మహా ధర్నా వంటావార్పు.

**రామగుండం :** స్థానిక పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ టోల్ ప్లాజా వద్ద లారీ యజమానులు పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించారు. 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న లారీలకు ఎలాంటి టోల్ వసూలు చేయవద్దంటూ హెచ్ కె ఆర్ యజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా హెచ్ కె ఆర్ యజమాన్యాన్ని స్తంభింపజేసి టోల్ వసూల్ ను నిలిపివేశారు. గత రెండు రోజుల నుంచి టోల్ ప్లాజా వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. ఈరోజు పెద్ద ఎత్తున లారీ యజమానులు ప్లాజా వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. 12 ఏళ్ల నుంచి నిరంతరం టోల్ వసూలు చేస్తున్న హెచ్ కే ఆర్ యజమాన్యం హైవేపై కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. టోల్ వసూలు మాఫీ చేయకుంటే నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దీంతోపాటు హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు, గ్రీనరీ, అంబులెన్స్, రెస్ట్ రూమ్స్, మెడికల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లారీ యజమానుల సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బయ్యపు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు.పాలకుర్తి మండల్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్. మరియు రామగుండము లారీ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఎంబసీ నుంచే పాకీ పనులు

రాయబార కార్యాలయం పేరుతో పాక్ చేసిన పాకీ పనులు అన్నీఇన్నీకావు. భారత్‌లోని ఈ రాయబార కార్యాలయాన్నే ఒక గూఢచర్య హబ్‌గా పాక్ వాడేసింది. తన కార్యకాలాపాలన్నీ ఇక్కడి నుంచే నిర్వహించసాగింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత దేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.భారత నిఘా సంస్థలు హర్యానాలో ఒక మహిళా యూట్యూబర్, ఒక కళాశాల విద్యార్థిని అరెస్టు చేసి, ఒక గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించాయి. ఇద్దరూ పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ కు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన నిందితురాలు జ్యోతి మల్హోత్రా అలియాస్ జ్యోతి రాణిని హిసార్‌లో అరెస్టు చేశారు. ఆమె 3,77,000 కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లతో "ట్రావెల్ విత్ జో" అనే యూట్యూబ్ ట్రావెల్ వ్లాగ్‌ను నడుపుతోంది.2023లో ట్రావెల్ కంటెంట్ క్రియేషన్ ముసుగులో జ్యోతి పాకిస్తాన్‌ను సందర్శించిందని, కానీ పాకిస్తాన్ హైకమిషన్ అధికారి అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయంతో ఆమె తప్పుదారిలో నడిచినట్లు సమాచారం. అతనే ఆమెకు ఐఎస్ఐ కార్యకర్తలతో పరిచయం చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. డానిష్‌ను గతంలో భారతదేశం నుండి బహిష్కరించారు. గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడినందుకు పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించారు. కాగా జ్యోతి పాకిస్తాన్‌కు ఆమె అనేకసార్లు వెళ్ళిన సమయంలో పాకిస్తాన్ నిఘా అధికారులను కలుసుకుని, భారత సైనిక స్థావరాలు, కదలికలపై సున్నితమైన సమాచారాన్ని వారికి అందించడం ప్రారంభించిందని తెలుస్తోంది. జ్యోతి మల్హోత్ర కమ్యూనికేషన్‌ను నిర్వహించడానికి వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించిందని, గుర్తింపును నివారించడానికి తన ఫోన్‌లో నకిలీ పేర్లతో ఐఎస్ఐ పరిచయాలను కూడా నిల్వ చేసిందని ఆరోపించారు. ఆపాకిస్తాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు ఆమె యూట్యూబ్ ఛానెల్‌లో అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న పాకిస్తాని గూఢచారుల అరెస్టుల సంఖ్య ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకూ పాకిస్తాని గూఢచారులు 14 మందిని కేంద్ర రక్షణా దళం అరెస్ట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ సైనిక ఉద్రిక్తతల తరువాత అనుమానిత పాకిస్తానీ గూఢచారుల పై ఖటిన చర్యలు తీసుకుంటున్న కేంద్రం ఉపక్రమించింది. పాకిస్తాన్ తరపున గూఢచర్యం చేయడం, భారత సైనిక సమాచారాన్ని పాకిస్తాన్ అధికారులకు చేరవేయడం వంటి ఆరోపణలపై మూడు రాష్ట్రాల నుంచి మొత్తం14 మందిని అరెస్టు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ 14 మంది గూఢచారులు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన వారికిగా గుర్తించారు. గూఢచర్యానికి హబ్‌గా ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం మారడం మరో విశేషం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంలో పట్టుబడిన పాకిస్తానీ గూఢచారులందరిలో, చాలా మందికి పాకిస్తాన్ రాయబార కార్యాలయంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రాయబార కార్యాలయం పేరుతో భారత్‌లో ఒక గూఢచర్య హబ్‌ను పాక్ ఏర్పాటు చేసి, తన కార్యకాలాపాలు నిర్వహించసాగింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత భారతదేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాత గూఢచారులుగా మారినట్లు గుర్తించారు. పాకిస్తాన్ వీసా, పాకిస్తాన్ పౌరసత్వం, డబ్బు సులభంగా లభిస్తాయని హామీ ఇవ్వడంతో గూఢచర్యానికి నిందితులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. పాకిస్తాన్ ఐఎస్ఐ నిఘా వర్గాలకు చేరవేసిన సమాచారం, ఉగ్రవాదులతో సంబంధాలు, నగదు లావాదేవీలు సహా పహల్గామ్ ఉగ్రదాడి కోణాల్లో గూఢచర్యానికి పాల్పడిన వారిని దర్యాప్తు సంస్థలు పలు కోణాల్లో ప్రశ్నిస్తున్నారు.హర్యానాలోని హిసార్‌కు చెందిన యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా, పాకిస్తాన్ వీసా, పాక్ స్పాన్సర్ చేసిన ట్రిప్పులు డబ్బుతో ఆకర్షితురాలై పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని ఉద్యోగి డానిష్‌తో పరిచయం ఏర్పడింది. భారతదేశ రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు పంపారని, తన ట్రావెల్ బ్లాగులు, వీడియోల ద్వారా పాకిస్తాన్‌కు సమాచారాన్ని చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి.దేవిందర్ సింగ్ ? హర్యానాలోని కైతాల్ నుంచి అరెస్టు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ సిబ్బంది డబ్బుతోపాటు అందమైన అమ్మాయిలను కలవడం వంటి ఆఫర్లతో ఆకర్షించబడ్డాడు. పాకిస్తాన్ కు మతపరమైన పర్యటన సందర్భంగా హనీట్రాప్ బాధితుడు ఇతడు. భారత సైనిక స్థావరాల గురించి సమాచారాన్ని పాకిస్తాన్ కు పంపినట్లు ఆరోపణలు వచ్చాయి.షాజాద్ ? యూపీలోని మొరాదాబాద్ నుంచి అరెస్టు. ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా పాక్ ఎంబసీ అధికారులతో పరిచయం. వ్యాపారవేత్త ముసుగులో సులభమైన పాకిస్తానీ వీసా, డబ్బుకోసం గూఢచర్యానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి.హర్యానాలోని నుహ్ కు చెందిన అర్మాన్.. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు డబ్బు పాకిస్తాన్ వీసాతో అర్మాన్ ను ప్రలోభ పెట్టినట్లు గుర్తింపు. నోమన్ ఇలాహి ? యుపిలోని కైరానా నివాసి. హర్యానాలోని పానిపట్‌లో అరెస్టు చేశారు.

పాకిస్తాన్ రాయబార కార్యాలయ ఉద్యోగులు అతన్ని కైరానాకు చెందిన ఉగ్రవాది ఇక్బాల్ కానాకు పరిచయం చేశారు. డబ్బు దురాశ కోసం యువతను ఐఎస్ఐ ఎజెండాతో అనుసంధానించే పని. పాకిస్తానీ ఏజెంట్లకు డబ్బు అందించే మధ్యవర్తి ఇతడు.గజాలా- ఆమె పంజాబ్‌లోని మలేర్‌కోట్లాకు చెందినది. పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ఉద్యోగి అయిన డానిష్, వితంతువు గజాలానువివాహం, ప్రేమ ఉచ్చులో బంధించి.. భారతదేశం అంతటా ఉన్న ఐఎస్ఐ ఏజెంట్లకు డబ్బు పంపించేవాడు.యాసిన్ మొహమ్మద్- అతను పంజాబ్ లోని మాలెర్ కోట్లా నివాసి. పాక్ రాయబార కార్యాలయ అధికారి డానిష్ సూచనల మేరకు పాక్ వీసా కోరుకునే వ్యక్తులను గూఢచర్యం చేయడానికి ప్రేరేపించాడు.మహ్మద్ తారిఫ్ ? హర్యానాలోని నుహ్‌లో అరెస్టు అయ్యాడు. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు ఇచ్చే డబ్బు, పాకిస్తాన్ వీసాతో ఆకర్షితుడయ్యాడు.పంచకుల నుంచి గుర్తు తెలియని మరో నిందితుడిని అరెస్టు చేశారు.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

## - పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
## - సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
## - తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.



ప్రకృతి ఒడిలో.. పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు.





### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది. ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి. దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి. నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది. చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహరం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.



**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే. స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి. అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు. సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి. అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది. టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది. బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది. దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా. అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

# తీరనున్న 3 జిల్లాల ప్రజల ఆశలు

**నిజామాబాద్ :** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర ఉంది. జాతీయ రహదారి 63 నువ్వు అభివృద్ధి పరుస్తూ నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కృషి మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల హైవే నిర్మాణానికి పర్యావరణ అనుమతులను మంజూరు చేసింది. చాలా కాలం నుంచి ఉన్న ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుంది.దీనికి సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించి మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ 63 నీ నాలుగు లైన్లుగా విస్తరించి, పట్టణాలు మరియు గ్రామాల దగ్గర బైపాస్ నిర్మించబోతున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి అవడానికి రూ.3,850 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కలలు కంటున్న కలలు త్వరలో నెరవేరబోతున్నాయి.ఏళ్ల తరబడి ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రజలు ఎదురుచూస్తున్న హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తాజాగా ఈ రోడ్డు నిర్మాణానికి వీలుగా ఉండే విధంగా అటవీ మరియు పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దాంతో త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులను చేపడతారు. మరో మూడు ఏళ్లలో ఈ హైవే పూర్తవుతుందని తెలుస్తుంది.ఎన్ హెచ్ 63 ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది.

ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దీనిని నాలుగు లైన్లుగా నిర్మించాలంటే చాలామంది ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. డబుల్ ట్రాక్ రోడ్లో చాలామంది ప్రమాదాలకు గురయ్యారు. నిత్యం ప్రజల రావణ సరుకు రావణా భారీ వాహనాలతో పాటు అనేక వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తాయి.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ మార్గాలని మరింత అభివృద్ధి చేయాలన్న అధికారుల కృషి ఫలించలేదు. కొన్ని కారణాల వలన అది కార్యరూపం దాల్చలేదు . తాజాగా ప్రధానమంత్రి కార్యాలయం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ పని ప్రారంభం కానుంది. గత ఎన్నికల్లో పర్యటన నిమిత్తం నిజామాబాద్కు వచ్చిన జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ఇచ్చిన హామీ మేరకు జాతీయ రహదారి 63 అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి.దేశంలో ఉన్న కీలక జాతీయ రహదారులలో ఈ రహదారి కూడా ఒకటి. ఎన్ హెచ్ 63 రహదారి మహారాష్ట్రలో దౌండ్ దగ్గర మొదలయ్యి తెలంగాణ రాష్ట్రం, చతిస్గడ్ రాష్ట్రం మీదుగా 1065 కిలోమీటర్లు కొనసాగి ఒడిస్సా రాష్ట్రంలోని కోరాపూట్ లో ముగుస్తుంది. ఈ రహదారి తెలంగాణ రాష్ట్రంలో బోధన్, నిజామాబాద్, ఆర్మూరు, మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల, లక్సెట్టిపేట, ధర్మపురి, మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాలమీదుగా ఈ రహదారి ఉంటుంది.

## వివాదాల్లో
# ఎంపీ రఘునందనరావు

**మెదక్ :** ఇన్నాళ్లపాటు తన వాగ్దాటితో.. ప్రత్యర్థులను ముప్పు తిప్పులు పెట్టే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడ్డారు. ఓ భూ వివాదాన్ని గులాబీ సోషల్ మీడియా తెరపైకి తీసుకువచ్చింది.వివాదాన్ని గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా సంస్థ రఘునందన్ రావు ప్రమేయం ఉందన్నట్టుగా భూముల వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఆ సోషల్ మీడియా ఎక్స్ ఫోజ్ చేసిన వివరాల ప్రకారం.. 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు అక్రమంగా కొట్టేసారట. ఆ భూములు మొత్తం కూడా అసైన్డ్ వట. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘునందన్ రావు అక్రమంగా ఈ భూములను తన పేరు, మన కుటుంబ సభ్యుల పేరు మీద చేయించుకున్నారట. దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట్ ? భూమ్ పల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలోని వడ్డెర, దళిత కుటుంబాలకు సంబంధించిన 84 ఎకరాల లావుణి భూమి ఉన్నది. ఇది అసైన్ రకానికి చెందినది. అయితే ఈ భూములను రఘునందన్ రావు కొనుగోలు చేసినట్టు భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఆ ఆరోపణలకు తగ్గట్టుగానే.. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం కూడా తెరపైకి కీలకమైన ఆధారాలను తీసుకొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని రఘునందన్ రావు క్లియర్ పట్టా చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూభారతిలో అసైన్డ్ భూములు పట్టాగా మార్చుకునే అవకాశం ఉందని.. అందువల్లే రఘునందన్ రావుకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది.84 ఎకరాల చుట్టూ రఘునందన్ రావు కంచె వేశారట. అక్కడికి ఎవరూ వెళ్లకుండా బౌన్సర్లతో సెక్యూరిటీ ఏర్పాటు చేశారట.. దీనిపై వట్టెం రామకృష్ణ అనే న్యాయవాది కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ భూముల బాగోతం బయటికి వచ్చిందని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది?ఈ వ్యవహారం బయట పెడితే మీడియా సంస్థలకు నోటీసులు పంపిస్తున్నారని.. కేసులు వేసి బెదిరిస్తామని రఘునందన్ రావు భయపెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఇక ఇటీవల కేటీఆర్ కూడా పేరు ప్రస్తావించకుండా రఘునందన్ రావు పై ఆరోపణలు చేశారు. భూములు తన పేరు, కుటుంబ సభ్యుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు.

ఆయన ఆరోపించిన తర్వాత ఇంతవరకు ఆ పార్టీ ఒక్క ఆధారం కూడా బయట పెట్టలేదు. కానీ అనూహ్యంగా రామకృష్ణ అనే న్యాయవాది ఈ వివరాలను బయట పెట్టడంతో.. ఇదేదో తమకృషి వల్లే అన్నట్టుగా భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేసుకుంటున్నది. అంతేకాదు ఆ భూములపై డ్రోన్ ద్వారా తీసిన వీడియోలను సోషల్ మీడియాలో తెగ పోస్ట్ చేస్తున్నది. అయితే 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు, ఆయన భార్య మంజుల, కూతురు సింధు పేరు మీద చేయించారని భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం ఆరోపిస్తోంది. త్వరలోనే మరిన్ని వివరాలు బయటపెడతామని చెబుతోంది. అయితే రాజకీయ దుర్గ తో నేరుగా రఘునందన్ రావు పై ఆరోపణలు చేస్తోంది. అంతేకాదు రఘునందన్ రావు వివరణ లేకుండానే ఏకపక్షంగా ఆరోపణలు చేస్తుంది. అయితే రఘునందన్ రావు మాత్రం లీగల్ నోటీసులు పంపిస్తూ.. సదరు సంస్థలపై పరువు నష్టం దావా వేస్తున్నట్టు చెబుతున్నారు.. చూడాలి మరి ఈ భూముల వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో? అన్నట్టు ఈ భూములను తమ ఇష్టానుసారంగా అమ్మినట్టు అక్కడి రైతులు చెబుతున్నారు. అలాంటప్పుడు ఇందులో వివాదం ఏముందో అర్థం కావడం లేదని బిజెపి నాయకులు అంటున్నారు.

# సైబర్ వలలో మాజీ ఐఏఎస్
## – మూడున్నర కోట్లుమాయం

**హైదరాబాద్ :** సైబర్ నేరాల, మోసగాళ్ల గురించి పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చెప్పినా.. జనాల చెవికి ఎక్కడం లేదు. ఏదో విధంగా మాయగాళ్ల వలలో పడి.. భారీగా సమర్పించుకుంటున్నారు. మరి ఇలా మోసపోతున్న వారి జాబితాలో కేవలం నిరక్షరాస్యులు, సామాన్యులు మాత్రమే ఉన్నారా అనుకుంటే పొరపాటు. బాగా చదువుకుని పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్న వారిని సైతం ఏమారుస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా ఇలాంటి సంఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది. మాజీ ఐఏఎస్ అధికారినే బురిడీ కొట్టించాడో సైబర్ నేరస్థుడు. సదరు అధికారి ఖాతా నుంచి ఏకంగా రూ.3.37 కోట్లు ఊడ్చేశాడు.స్టాక్మార్కెట్లో భారీలాభాలు ఆర్జించొచ్చంటూ సైబర్ నేరస్థుడు.. విశ్రాంత ఐఏఎస్ను మాయ చేశాడు. అంతేకాక విడతల వారీగా ఆయన బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు డ్రా చేస్తూ.. మొత్తంగా రూ.3.37 కోట్లు ఊడ్చేశాడు. సదరు అధికారి.. ఉమ్మడి రాష్ట్రంలో ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో పనిచేసిన విశ్రాంత ఐఏఎస్(72) కావడం గమనార్హం. ప్రస్తుతం ఆయన హైదరాబాద్లోని సోమాజీగూడలో నివాసముంటున్నారు. కొన్ని నెలల క్రితం ఆయన సెల్ఫోన్కు ట్రేడింగ్ ప్లాట్ఫాం పేరిట ఒక లింక్ వచ్చింది.అయితే సదరు అధికారికి ట్రేడింగ్ మీద ఆసక్తి ఉండటంతో.. ఆ మెసేజ్కు స్పందించాడు.

దీంతో సైబర్ నేరగాడు.. తాను కంపెనీ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ అర్జున్ మెహతాను అంటూ.. మాజీ ఐఏఎస్ అధికారితో పరిచయం పెంచుకున్నాడు. ఈక్రమంలో తాము రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానంతో మ్యూచువల్ ఫండ్స్, ఐపీవోల్లో పెట్టుబడులు పెడితే లిస్టింగ్ సమయంలోనే 120–160 శాతం వరకు లాభాలు పొందొచ్చని సైబర్ నేరగాడు.. అధికారికి ఆశ చూపాడునేరస్థుడి మాయమాటలు నమ్మిన మాజీ ఐఏఎస్ అధికారికి.. సైబర్ నేరస్థుడు రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో వాట్సప్ వీడియోకాల్ చేస్తూ షేర్మార్కెట్ వ్యవహారాలపై సలహాలు ఇస్తుండే వాడు. గ్లోబల్ ప్లాట్ఫాంపై పోటీపడుతున్న తనకు అనుకూలంగా ఓటు వేయాలని.. అలా చేస్తే తాను నంబర్వన్ స్థానానికి చేరుకుంటున్నానని తెలిపేవాడు. అంతేకాక సదరు అధికారిని నమ్మించడం కోసం.. తాను ఫస్ట్ ప్లేస్కి చేరుకున్నానంటూ.. అప్పుడప్పుడు 5వేలు, 10 వేల రూపాయలు బోనస్గా ఇచ్చేవాడు. అలా నెమ్మదిగా సైబర్ నేరస్థుడు సదరు మాజీ ఐఏఎస్ నమ్మకం సంపాదించాడుఆ తర్వాత తన ప్లాన్ అమలు చేశాడు. సదరు అధికారి తనను పూర్తిగా నమ్మాడని భావించిన తర్వాత.. మోసగాడు.. స్టాక్మార్కెట్ పెట్టబడుల పేరిట తాను సూచించిన ఖాతాలకు పలుమార్లు నగదు బదిలీ చేయించుకున్నాడు. మార్చి 30 నుంచి మే నెల 13వ తేదీ వరకు.. విడతల వారీగా మొత్తం రూ.3.37 కోట్లను తన ఖాతాలో వేయించుకున్నాడు. ఈ మొత్తం పెట్టుబడికి రూ.22.35 కోట్ల లాభమొచ్చిందని విశ్రాంత ఐఏఎస్ వర్చువల్ ఖాతాలో చూపించాడుభారీ లాభాలు ఆర్జించానని భావించిన ఆ మాజీ ఐఏఎస్ అధికారి.. ఆ సొమ్మును విత్డ్రా చేసుకునేందుకు ప్రయత్నించాడు. కానీ సాధ్యం కాలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన అధికారి.. పోలీసులు ఆశ్రయించి.. కేసు నమోదు చేశాడు.

# బీటెక్ ఫీజును మించి ఎల్ కేజీ ఫీజు

**హైదరాబాద్ :** కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల లో స్కూల్ ఫీజులు చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ఇంజినీరింగ్ ఫీజుల కంటే కూడా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ఫీజులు భారీగా ఉంటున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రైవేట్ కాలేజీల్లో ఇంజినీ రింగ్ ఏడాది ఫీజులు రూ.40వేలు నుంచి రూ.లక్ష వరకు ఉన్నాయి. అదే స్కూల్ ఫీజుల విషయానికొస్తే ఏడాదికి లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ విద్యానగర్లోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఎల్కేజీ ఫీజుకు డొనేషన్ రూ.లక్ష, ఫీజు రూ.1.6లక్షలు ఉంది.మాదాపూర్, కొండా పూర్లోని సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ చెప్పే స్కూళ్లలోనైతే ఎల్కేజీ ఫీజు రూ.4లక్షల వరకుంటే, ఒకటో తరగతి ఫీజు దాదాపు రూ.4లక్షల నుంచి రూ.6లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హిమాయత్నగర్లోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఎల్కేజీకి రూ.60వేల వరకు డొనేషన్, రూ.1.5లక్షలు ఫీజును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఇందులో రకరకాల పేర్లతో ఈ ఫీజులను వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజులని, స్పెషల్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, డొనేషన్, కంప్యూటర్ ఫీజు, ట్రాన్స్పోర్ట్ ఫీజు, ల్యాబ్ ఫీజులని వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.కొన్ని స్కూళ్లు మాత్రం వీటికి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం.. అడ్మిషన్ తీసుకునేట ప్పుడు డొనేషన్ల లాంటి పేర్లతో ఎలాంటి ఫీజులను వసూలు చేయవద్దు. కానీ, కార్పొరేట్ పాఠశాలలు వీటిని పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఫీజులను ప్రతి ఏటా 20శాతం నుం చి 50శాతం వరకు పెంచేస్తున్నాయి. బడ్జెట్ స్కూళ్లు (చిన్నవి), ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు వేలు, లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఐఐటీ ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్లాం టి పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను స్కూ ళ్లు ఆకర్షిస్తున్నాయి. వాస్తవానికి నిబంధనల ప్రకారం స్కూళ్లకు ఈ తరహా పేర్లు ఉండకూడదు. కానీ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడంతో ఇవి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 12వేల వరకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లున్నాయి. ఇందులో 40లక్షల వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఫీజులపై నియంత్రణ ఉండా లని గత కొన్నేళ్లుగా విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ సంఘాలు పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.అయితే ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ కోసం 2017లో కేసీఆర్ ప్రభుత్వం ప్రొ ఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమి టీ వేసింది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఇప్పటికీ ఫీజుల నియంత్రణపై సర్కారు నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఫీజు ల నియంత్రణపై దృష్టిసారించి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించింది. పలు సంఘాల ప్రతినిధులు తమ వాదనలు వినిపించారు. ఏటా 15శాతం ఫీజులు పెం చుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.ఫీజుల పెంపు 15శాతం మించితేనే ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఆధీనంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ప్రొఫెసర్ తిరు పతిరావు కమిటీ సిఫారసులు అమలుచేయాలని కోరారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై దృష్టిపెట్టాలని, చిన్న చిన్న స్కూళ్లను ఇబ్బందులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మరోసారి దీనిపై ప్రభుత్వం సమావేశమై ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు చెబుతున్నాయి

## బుచ్చిలో రోడ్డు ప్రమాదం,ఇంట్లోకి
# దూసుకెళ్లి కాలువలో పడిన కారు..
## – తప్పిన ప్రాణాపాయం

**నెల్లూరు** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని బైపాస్ రోడ్డు కృష్ణ హాల్ సమీపం లో ఓ కారు ఇంటి ప్రహరీ గోడను ఢీకొని కాలువలో బోల్తా పడింది. ఇంటి యజమాని వృద్ధురాలైన శాలమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి తాను ఇంటి వరండాలో నిద్రిస్తుండగా కారు వేగంగా వచ్చి ప్రహరీ గోడను ఢీకొని కాలువలో పడిందన్నారు. కారు ఢీకొట్టడంతో ప్రహరీ గోడ తో పాటు కుళాయి పంపు కూడా ధ్వంసం అయిందని చెప్పారు. ప్రహారి గోడ రాళ్లు తన సమీపంలో పడటంతో భయభ్రాంతులకు గురయ్యానన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి కాకపోవడంతో స్థానికులు ఊపిరిపించుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరుపై విచారిస్తున్నారు. ఇటీవలే ఇదే రోడ్డు లో ఇదే తరహాలో రోడ్డు పక్కన ఉన్న ఇంటిని కారు ఢీ కొన్న ప్రమాదం లో 5 మంది వైద్య విద్యార్థులు, ఆ ఇంటి యజమాని మొత్తం ఆరు మంది దుర్మరణం పాలయ్యారు....ఇప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.... రోడ్డు ప్రమాదం,ఇంట్లోకి దూసుకెళ్లి కాలువలో పడిన కారు..తప్పిన ప్రాణాపాయం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని బైపాస్ రోడ్డు కృష్ణ హాల్ సమీపం లో ఓ కారు ఇంటి ప్రహరీ గోడను ఢీకొని కాలువలో బోల్తా పడింది. ఇంటి యజమాని వృద్ధురాలైన శాలమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి తాను ఇంటి వరండాలో నిద్రిస్తుండగా కారు వేగంగా వచ్చి ప్రహరీ గోడను ఢీకొని కాలువలో పడిందన్నారు. కారు ఢీకొట్టడంతో ప్రహరీ గోడ తో పాటు కుళాయి పంపు కూడా ధ్వంసం అయిందని చెప్పారు. ప్రహారి గోడ రాళ్లు తన సమీపంలో పడటంతో భయభ్రాంతులకు గురయ్యానన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి కాకపోవడంతో స్థానికులు ఊపిరిపించుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరుపై విచారిస్తున్నారు. ఇటీవలే ఇదే రోడ్డు లో ఇదే తరహాలో రోడ్డు పక్కన ఉన్న ఇంటిని కారు ఢీ కొన్న ప్రమాదం లో 5 మంది వైద్య విద్యార్థులు, ఆ ఇంటి యజమాని మొత్తం ఆరు మంది దుర్మరణం పాలయ్యారు....ఇప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు....బుచ్చి లో రోడ్డు ప్రమాదం,ఇంట్లోకి దూసుకెళ్లి కాలువలో పడిన కారు..తప్పిన ప్రాణాపాయం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని బైపాస్ రోడ్డు కృష్ణ హాల్ సమీపం లో ఓ కారు ఇంటి ప్రహరీ గోడను ఢీకొని కాలువలో బోల్తా పడింది. ఇంటి యజమాని వృద్ధురాలైన శాలమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి తాను ఇంటి వరండాలో నిద్రిస్తుండగా కారు వేగంగా వచ్చి ప్రహరీ గోడను ఢీకొని కాలువలో పడిందన్నారు. కారు ఢీకొట్టడంతో ప్రహరీ గోడ తో పాటు కుళాయి పంపు కూడా ధ్వంసం అయిందని చెప్పారు. ప్రహారి గోడ రాళ్లు తన సమీపంలో పడటంతో భయభ్రాంతులకు గురయ్యానన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి కాకపోవడంతో స్థానికులు ఊపిరిపించుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరుపై విచారిస్తున్నారు.ఇటీవలే ఇదే రోడ్డు లో ఇదే తరహాలో రోడ్డు పక్కన ఉన్న ఇంటిని కారు ఢీ కొన్న ప్రమాదం లో 5 మంది వైద్య విద్యార్థులు, ఆ ఇంటి యజమాని మొత్తం ఆరు మంది దుర్మరణం పాలయ్యారు....ఇప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సెంట్రల్ నియోజకవర్గం
# తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వుండాలి

**విజయవాడ** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సింగ్ నగర్ షాదీఖానాలో నియోజకవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరు అయ్యారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, పి బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామ రాజు, పార్టీ నాయకులు నివాళులర్పించారు. సెంట్రల్ నియోజకవర్గం లో డివిజన్ ఇన్చార్జ్లు, అనుబంధ సంఘ నాయకుల పేర్లను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జ్లు, ప్రధానకార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఎంపి మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో జరిగే మినీ మహానాడులో ముందుగా సెంట్రల్ నియోజకవర్గం కి హాజరుకావటం సంతోషంగా వుంది. సింగ్ నగర్ ఫ్లై ఓవర్, గుణదల ఫ్లై ఓవర్ సమస్యలపై మహానాడు తర్వాత ఎమ్మెల్యే బొండాతో కలిసి సీఎం చంద్రబాబును కలుస్తాము. ప్రతిపక్షంలో వున్న సమయంలో ప్రజల సమస్యలపై పోరాటం చేశాము.అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వుండాలని అన్నారు.. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాలను ఎంపి కేశినేని శివనాథ్ ఆమోదించారు.

## అభివృద్ధి పనులు
# వేగంగా పూర్తి చేయండి

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని జీవకోన, రాజీవ్ గాంధీ కాలని తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్య పనులను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవకోన వంటి ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలని, ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త తొలగించడం, కాలువలు శుభ్రం చేయడం వంటివి ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడా ఈఈ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, తదితరులు ఉన్నారు.

# రక్తం రహదారి : ఘోర రోడ్డు ప్రమాదం

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో నేషనల్ హైవే 163 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని డిన్నర్ కు వెళ్లి వెళ్తున్న ఒక బస్సు, వెనుక నుంచి ఢీ కొట్టింది. బస్సులో సుమారు 60 మంది ఉన్నట్టు సమాచారం. నలుగురు బస్సులో ఇరుక్కుని మృతి చెందారు. స్థానికులు పోలీసులు మృతదేహాలను అతి కష్టంగా బయటకు తీసారు. పరిగి లో డిన్నర్ కు హాజరై తిరిగి తమ గ్రామానికి ట్రావెల్స్ బస్సులో వెళుతుండగా ఘటన జరిగింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందన వెల్లి గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. క్షతగాత్రులను మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాధితులను పరామర్శించిన
# ఎమ్మెల్యే కాలే యాదయ్య



**పరిగి** చందన వెల్లి గ్రామానికి చెందిన నలుగురు మృతి పట్ల చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. షాబాద్ మండలం చందన వెల్లి గ్రామ వాసులు శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో నేషనల్ హైవే పై రాత్రి ప్రమాదవశాత్తూ ఘోర రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై వికారాబాద్ లోని ఈషా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారి దగ్గరికి వెళ్ళి అయన , పరామర్శించారు. తరువాత అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలన్నారు.

## కృత్రిమ అవాసాలను విడుదల చేసిన
# మంత్రి అచ్చెన్నాయుడు

**విశాఖపట్నం** విశాఖలోని జాలారి ఎండాడ సము ద్రంలో రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృత్రిమ ఆవాసాలను విడుదల చేశారు. వీటి ఏర్పాటుతో మత్స్య సంపద వృద్ధి చెంది మత్స్యకారుల జీవనో పాధి మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్రలో మొదటి విడతగా 22 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని, భవిష్యత్తులో ఇతర జిల్లాల్లోనూ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## భారీ వర్షానికి బెంగళూరు
# అతలాకుతలం

**బెంగళూరు** కర్ణాటక రాజధాని బెంగ ళూరులో వర్ష బీభత్సం సృష్టించిం ది.నగరవ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. పలు లోతట్టు ప్రాంతాలతో పాటు వాహనాలు నీట మునిగాయి. రోడ్ల పైకి నీరు చేరడంతో వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. రహదారులపై నీళ్లు చెరువుల ను తలపించాయి. హెణ్ణూరు ప్రాం తంలోని ఓ అనాథాశ్రమంలోకి వర్షపు నీరు చేరడంతో వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం దాకా మంచాల పైనుంచి దిగే పరిస్థితి లేదు. కేఆర్ పురం పరిధిలోని సాయి లేఅవుట్లో ప్రజలు రెండో రోజూ ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. కాలనీలోని పలు ఇళ్లలోకి నీరు చేరింది.నెలమంగళ మార్గంలో జాతీయ రహదారి సర్వీ స్ రోడ్లపై నాలుగు అడుగులకుపైగా నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడిని
# తన్నిన కాంగ్రెస్ నాయకుడు

**రాజన్న సిరిసిల్ల** తనకు చెప్పకుండా ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోశాడని ఆగ్రహంతో లబ్ధిదారుడిని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కిషన్ తన్నిన వైనం వైరలయింది.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రాళ్ళపేట గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవ్వగా, ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసుకున్నాడు.తనకు చెప్పకుండా ముగ్గు పోశాడని ఆగ్రహంతో లబ్ధిదారుడితో గొడవ పడగా, ఒకరి జోలికి ఒకరు వెళ్లకూడదని గ్రామ పెద్దలు తీర్మానించారు.దీంతో కాంగ్రెస్ నాయకుడు కిషన్ మరింత ఆగ్రహంతో రెచ్చిపోయి, శ్రీనివాస్ గౌడ్ ను కాలితో తన్ని దుర్భాషలాడాడు. ఊరిలో ఎవరు ఏ పని చేసినా తనకు చెప్పాలని, లేకపోతే ఎలాంటి పథకాలు రాకుండా ఆపేస్తానని ఇబ్బంది పెడుతున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు.

## ప్రకాశం పంతులుకు
# నివాళులర్పించిన వైఎస్ జగన్

**తాడేపల్లి** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమం జరిగింది. , ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శత్రుచర్ల పరీక్షిత్ రాజు, అలజంగి జోగారావు, తిప్పల నాగిరెడ్డి, మళ్ళ విజయ్ ప్రసాద్, వాసుపల్లి గణేష్, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గన్నవరంలో భారీ వాన

**గన్నవరం** కృష్ణాజిల్లా గన్నవరం లో ఈరోజు తెల్లవారుఝాము నుండి గాలి వాన బీభత్సం సృష్టించింది. నగరంలో ఎండ తీవ్రతతో ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నా సమయంలో వాతావరంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకున్నాయి.

గన్నవరం రహదారి ప్రాంతంలో నల్లటి మేఘాలు ఒక్కసారిగా కమ్మేసాయి. భారీ ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది దీంతో లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలుచోట్ల విద్యుత్కు అంతరాయం ఏర్పడింది.

## బోరుగడ్డ అనిల్‌కి
# మరో కేసులో ఉచ్చు

**గుంటూరు** బోరుగడ్డ అనిల్ కి మరో కేసులో ఉచ్చు బిగిస్తోంది. పెదకాకాని మండల సర్వేయర్ మల్లిఖార్జున రావు బెదిరించిన కేసులో పెదకాకాని పోలీసులు అనంతపురం వెళ్లారు. ఈ కేసులో అనిల్ గత ఎనిమిది ఏళ్లుగా కోర్టుకి హాజరు కాలేదు.

పిటి వారెంట్ పై అనిల్ ను తెచ్చి గుంటూరు కోర్టులో హాజరు పర్చనున్నారు.2016 మే 9 న సర్వేయర్ తన స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వాలని.విధులకు ఆటంకం కలిగించి బెదిరించారని పోలీస్ స్టేషన్ లో బాధితుడు పిర్యాదు చేసాడు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే



'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్డ్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హీరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్



బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది.




విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా

హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ



రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది. వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?

అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హీరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.



## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి

స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకాముర తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకాముర హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకాముర‌తో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని



అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'

1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా



మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం

బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయి తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం



కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ

ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

# మహానాడుకు జూనియర్...

**కడప :** తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా మహానాడు నిర్వహించాలని టిడిపి హై కమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కడపలో మహానాడు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు హాజరు కానున్నారు.మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టారు. అటు తరువాత పార్టీ కార్యక్రమాలతో పాటు మహానాడులోనూ పాల్గొన్నారు. 2014లో ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. అటు తరువాత క్రమేపి పార్టీతో పాటు కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పూర్తిగా సినిమాలకే పరిమితం అయ్యారు.అయితే 2024 ఎన్నికలకు ముందు జూనియర్ ఎన్టీఆర్ పేరు తరచూ పార్టీలో వినిపించేది. జూనియర్ ఎన్టీఆర్ సేవలను వినియోగించుకోవాలని కేడర్ కోరేది. అయితే జూనియర్ ఎన్టీఆర్ పార్టీతో పాటు నందమూరి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేవారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొందరు ముఖ్య నేతలు జూనియర్ ఎన్టీఆర్ తో సహితంగా ఉండడం? వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై టిడిపి అంచనాలకు తగ్గట్టు జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడం టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన ఆగ్రహానికి కారణమయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచిన తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్ కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అటు తరువాత జూనియర్ ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు లభించడంపై జూనియర్ ఎన్టీఆర్ను అందరూ అభినందించారు. ఒక రకమైన సానుకూల వాతావరణం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో జూనియర్ ఎన్టీఆర్ మహానాడుకు పిలిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అయితే పూర్తిగా సినిమాలపైనే ఫోకస్ పెట్టారు జూనియర్ ఎన్టీఆర్. మరి టిడిపి నుంచి ఆహ్వానం వెళ్తే ఎలా స్పందిస్తారో చూడాలి.

## వంద రోజులుగా జైల్లోనే వంశీమోహన్

### - రాజకీయాలకు గుడ్ బై

**విజయవాడ :** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇప్పట్లో జైలు నుంచి బయటపడే అవకాశం కనిపించడం లేదు. ఆయనపై వరుస పెట్టి కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఒక కేసులో బెయిల్ లభిస్తే.. మరో కేసు నమోదు చేస్తున్నారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ ఖైదీగానే ఉండిపోవాల్సి వస్తోంది. మరోవైపు ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. శ్వాస తీసుకోవడానికి కూడా ఆయన ఇబ్బంది పడుతున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వల్లభనేని వంశీ మోహన్ పరిస్థితిని తలచుకొని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. అదే సమయంలో వల్లభనేని వంశీ మోహన్ రాజకీయంగా తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలను తలచుకొని ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజకీయాల విషయంలో కీలక నిర్ణయానికి వచ్చారు. బెయిల్ లభించిన వెంటనే ఆయన ఓ ప్రకటన చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ కామెంట్స్ పై పశ్చాత్తాపం.. గన్నవరం నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు టిడిపి అభ్యర్థిగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2014లో తొలిసారిగా గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019లో రెండోసారి ఆయనకే ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. జగన్ ప్రభంజనంలో సైతం వల్లభనేని వంశీ మోహన్ టిడిపి అభ్యర్థిగా గెలిచారు. అయితే గెలిచిన కొద్ది రోజులకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఆ వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నది బహిరంగ రహస్యం. అయితే ఇప్పుడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు వల్లభనేని వంశీ మోహన్. సుమారుగా 100 రోజులపాటు జైల్లో ఉండి అనారోగ్యానికి గురయ్యారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో న్యాయ సాయం అందడం లేదని ఆవేదనతో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం తన వ్యక్తిగతంగా దెబ్బతిన్నానని.. నాడు తాను ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నట్లు తెలుస్తోంది.గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి, అక్కడ పనిచేస్తున్న సత్య వర్ధన్ అనే వ్యక్తి కిడ్నాప్ వంటి కేసులు నమోదు చేశారు ఏపీ పోలీసులు. ఫిబ్రవరి 13న హైదరాబాదులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేశారు. అప్పటినుంచి కేసు మీద కేసులు పెడుతూనే ఉన్నారు. మొత్తం ఆరు కేసులు పెట్టారు. అందులో ఐదు కేసుల్లో బెయిల్ లభించింది. అయితే ఇంతలో నకిలీ ఇళ్లపట్టాలకు సంబంధించి కేసు నమోదు చేశారు. దీంతో ఆయన రిమాండ్ మరో రెండు వారాలపాటు పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. అయితే వల్లభనేని వంశీ మోహన్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో సాయం అందడం లేదు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు తెలుస్తోంది. లాయర్లతో వంశీ మోహన్ భార్య స్వయంగా మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ కోసం ఇంత చేస్తే.. అధినేత జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడంపై వల్లభనేని వంశీ మోహన్ ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు గన్నవరం విషయంలో జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను దుట్టా రామచంద్ర రావు కుమార్తెకు అప్పగిస్తారని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో వల్లభనేని వంశీ మోహన్ లో మరింత మనస్థాపం పెరిగినట్లు సమాచారం. తనకు మాట మాత్రం చెప్పకుండా నియోజకవర్గ బాధ్యతలు వేరొకరికి ఎలా అప్పగిస్తారని లోలోపల బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే బెయిల్ పై విడుదలైన వెంటనే ఒక ప్రకటన జారీ చేయాలని వంశీ నిర్ణయించుకున్నట్లు సమాచారం. రెండుసార్లు తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి తన ప్రభావాన్ని కోల్పోయారు. తన ఈ పరిస్థితికి జగన్మోహన్ రెడ్డి తీరు కారణమని వల్లభనేని వంశీ మోహన్ ఆరోపించే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే వల్లభనేని వంశీ మోహన్ లో రియలైజేషన్ కనిపిస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా ఆయన ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

### - అనాధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం




**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )**సినీ నటుడు నందమూరి తారక మారావు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నంది పల్లె గ్రామ కూడలిలో నందిపల్లె యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం షాలోమ్ అనాథ పిల్లల శరణాలయానికి వెళ్లి అక్కడున్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా నంది పుల్ల గ్రామం యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజులలో మంచి సినిమాలు చూసి ప్రజలలో మరింత క్రేజ్ పెంచాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు

# జగన్ అరెస్ట్ తప్పదా...

**కడప :** ఏపీ లిక్కర్ స్కాం కేసు వైసీపీలో ప్రకంపనలు రేపుతోందా? కేసులో గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన ఉన్నతాధికారులు అరెస్టులు, రిమాండ్ బాట పడుతుండడం ఫ్యాన్ పార్టీలో గుబులు రేపుతోందా? ఇప్పటికే సిట్ పలువురు ముఖ్య నేతలను, ఉన్నతాధికారులను అరెస్ట్ చేసి విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసులో గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో పనిచేసిన కీలక అధికారులంతా ఒక్కొక్కరుగా అరెస్ట్ అవుతుండడంతో వైసీపీలో గుబులు రేపుతోందట.జగన్ సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి కె.ధనుంజయ్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేయడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. అలాగే మాజీ సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పను కూడా సిట్ అరెస్ట్ చేసి విచారిస్తోంది. అయితే సిట్ విచారణలో ఈ ముగ్గురు కీలక నిందితులు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ప్రాథమిక విచారణలో తేలిన అంశాలన్నింటిని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచినట్లు సిట్ అధికారులు చెబుతున్నారు. దీంతో ముందు ముందు మరిన్ని కీలక అరెస్టులు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.లిక్కర్ స్కాంలో అన్నీతానై వ్యవహరించిన ఏ1 రాజ్ కసిరెడ్డిని పోలీసులు ఎప్పుడో అరెస్టు చేశారు. ఆయన వాంగ్మూలంతో గత ప్రభుత్వంలో సీఎంవోలో కీలక అధికారులుగా పనిచేసిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ సీఎం ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డిని తాజాగా అరెస్టు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వంతో సంబంధం లేని బాలాజీ గోవిందప్ప అనే ఆడిటర్, భారతీ సిమెంట్స్ పర్మినెంట్ డైరెక్టరును రిమాండుకు తరలించారు. ఈ ముగ్గురి అరెస్టుతో సిట్ నెక్ట్స్ స్టెప్ ఏంటి అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. ముందుగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా పథకం వేసిందని అంటున్నారు.లిక్కర్ స్కాంలో నిందితులుగా అభియోగాలు ఎదుర్కొంటున్న ఎంపీ మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితులు.. జగన్ తో మంచి అనుభందం ఉన్న మిథున్ రెడ్డిని ఇరుకునపెడితే జగన్ ను ఇబ్బంది పెట్టొచ్చని వ్యూహం ప్రభుత్వం అమలు చేస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి., లిక్కర్ స్కాంలో కమీషన్ల మొత్తం రాజ్ కేసిరెడ్డి ద్వారా ధనుంజయ్ రెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డికి చేరిందని వారిద్దరూ బిగ్ బాస్ కు అందజేశారని సిట్ లీకులిస్తోంది. అంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రమేయం ఉందని పరోక్షంగా సిట్ ప్రచారం చేస్తోందని అంటున్నారు.ప్రస్తుతానికి జగన్ ను ఇబ్బంది పెట్టే సరైన ఆధారాలు లేకపోవడంతో కేసులో ఎక్కడా ఆయన పేరు ప్రస్తావించడం లేదని చెబుతున్నారు. కానీ, ఆయన చుట్టూ ఉన్నవారిని అరెస్టు చేయడం ద్వారా జగన్ ను టచ్ చేసే అవకాశాలు ఉన్నాయనే సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. స్కాంలో వచ్చిన ముడుపులు వేరే వారికి బదిలీ చేయడంలో ఏ1 రాజ్ కసిరెడ్డి కీలక పాత్ర పోషించారని ఆర్డర్ ఆఫ్సైట్ నిర్ణయాల్లో ఇతర నిందితులతో కలిసి ధనుంజయ్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.లిక్కర్ స్కాంలో ఏ1, తన సన్నిహితుల నుంచి ముడుపులు వసూలు చేసి చివరికు ఎవరికి చేర్చారో గుర్తించాల్సి ఉందని వెల్లడించింది. సిండికేట్ సభ్యుల సమావేశాల్లో పాల్గొని ముడుపులు సకాలంలో అందేలా చూశారని సిట్ గుర్తించిందట. ఈ కేసులో ఏ1 రాజ్ కసిరెడ్డి, ఏ2 వాసుదేవ రెడ్డి, ఏ3 సత్య ప్రసాద్, ఏ4 మిథున్ రెడ్డి, ఏ5 విజయ సాయిరెడ్డి కలిసి అనేక సమావేశాల్లో పాల్గొన్నారని..ఏ1 కసిరెడ్డి కార్యాలయానికి పదే పదే వెళ్లి ముడుపుల వసూళ్ల పర్యవేక్షించారని సిట్ రిమాండ్రిపోర్టులో పేర్కొంది.ఏపీ లిక్కర్ స్కాంలో ఒకవైపు కీలక నిందితులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని విచారించిన సిట్..ఆ తర్వాత వీరిని విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా..కోర్టు వీరికి 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ ను విధించింది. వెంటనే వారిద్దరిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే వీరినుంచి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని.. ఇద్దరిని ఏడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని రిమాండ్ రిపోర్ట్లో సిట్ కోరింది తద్వారా వీరి నుంచి మరిన్ని కీలక విషయాలను రాబట్టేందుకు సిట్ వ్యూహాలను రచిస్తోంది.ఇలా ఒకవైపు సిట్ ప్రశ్నలవర్షం, మరోవైపు కోర్టుల్లో వీరికి ముందస్తు బెయిళ్లు లభించకపోవడంతో జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఒకవైపు సిట్ దర్యాప్తు కొనసాగుతుంటే మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగింది. ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డిలను ఈడీ కూడా విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈడీ విచారణలో బయటపడే విషయాలను బట్టి వీరి ఆస్తులతో పాటు బంధువులు, సన్నిహితుల ఆస్తులను కూడీ ఈడీ అటాచ్ చేసే అవకాశం స్పష్టంగా కన్పిస్తోంది.. ఈడీ విచారణలో ఎలాంటి విషయాలను బయటపెడతారో చూడాల్సి ఉంది.ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటివరకు మొత్తం ఏడుగురిని సిట్ అరెస్ట్ చేసింది. ఈ ఏడుగురిలో ఆరుగురు నేరుగా ప్రధాన నిందితుడు ఏ1 అయిన కేసిరెడ్డితో సంబంధాలు ఉన్నవారుగా సిట్ ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. ఇక ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డిలు సిట్ కస్టడీ విచారణలో ఏం చెప్పబోతున్నారనేదే ఉత్కంఠగా మారింది. అయితే ఓవైపు సిట్ వేట, మరోవైపు రంగంలోకి దిగిన ఈడీ..మరోవైపు కోర్టుల్లో వీరికి చుక్కెదురు?ఇలా ఎటువెళ్లినా నిందితులందరికి నిరాశే ఎదురవుతోంది.

ఈ పరిణామాలు చూస్తుంటే?లిక్కర్ స్కాంలో వైసీపీ నేతలు తప్పించుకునే దారులన్నీ మూసుకుపోయినట్లే అన్న టాక్ విన్పిస్తోంది. ఈ కేసులో వైసీపీ అధినేత జగన్ ఇక అష్టదిగ్బంధనంలో చిక్కుకున్నట్లే అన్న వాదనలు విన్పిస్తున్నాయి. కేసులో కీలకంగా ఉన్న ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప?ఈ ముగ్గురు చెప్పే విషయాలను బట్టి?రాబోయే రోజుల్లో పార్టీ పెద్దల అరెస్ట్ లు ఉండొచ్చనే ఊహాగానాలు పార్టీవర్గాల్లో విన్పిస్తున్నాయి.

### జగన్ పైనే వేళ్లన్నీ

వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేస్తారా? మద్యం కుంభకోణంలో తదుపరి అరెస్ట్ ఆయనదేనా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అనుమానంలో నిజం ఉందా? అంతటి సాహసం చంద్రబాబు చేస్తారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. సెంటిమెంట్ అనే ప్రాతిపదికన ఏపీ రాజకీయాలు జరుగుతుంటాయి. కాంగ్రెస్ పార్టీ అకారణంగా జగన్మోహన్ రెడ్డిని జైలు పాలు చేయడంతోనే ఆయనపై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటయింది. అధికారంలోకి రాగలిగింది. మొన్నటికి మొన్న చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టడం కూడా సింపతి వచ్చింది. మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమి గెలుపునకు కారణమైంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేస్తారా? అనే ప్రశ్న వినిపిస్తోంది.ప్రస్తుతం మద్యం కుంభకోణం ఏపీలో కుదిపేస్తోంది. ఈ కేసులో వరుసగా కీలక వ్యక్తుల అరెస్టులు జరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభకోణం జరిగిందని కూటమి ప్రభుత్వం అనుమానించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫుల్ ఫోకస్ పెట్టింది. సిఐడి ప్రాథమిక విచారణ చేపట్టింది. కీలక ఆధారాలు లభించడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేతలు, అధికారుల పేర్లు బయటపడ్డాయి. దీంతో అరెస్టుల పర్వం కూడా ప్రారంభం అయింది. ఇప్పటికే 8 మంది వరకు అరెస్ట్ అయ్యారు. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి ది అని తెగ ప్రచారం నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా రాజ్ కసిరెడ్డి ఉన్నారు. ఇదే విషయాన్ని ఇదే కేసులో ఏ 5 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకటించారు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఆయనకు నోటీసులు ఇవ్వడంతో విచారణకు హాజరయ్యారు. ఆధారాలతో పాటు కీలక వాంగ్మూలం కూడా ఇచ్చారు. రాజ్ కసిరెడ్డి తో పాటు ఆయన ప్రధాన అనుచరుడు అరెస్ట్ అయ్యారు. అంతకుముందు వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఏపీ బేవరేజెస్ ఎండిగా పనిచేసిన వాసుదేవ రెడ్డి సైతం అరెస్టయ్యారు. ఇటీవల వైసిపి హయాంలో సీఎంఓలో కీలకంగా వ్యవహరించిన ధనుంజయ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. ఈ వరుస కీలక వ్యక్తులు అరెస్టు కావడంతో తదుపరి అరెస్ట్ జగన్మోహన్ రెడ్డి అని తెగ ప్రచారం జరుగుతోంది.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఇంకా నాలుగేళ్ల పాలన ఉంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా బదనం చేస్తేనే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అవుతుందని ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయడం ద్వారా మరోసారి ఆయన అవినీతిని బయట పెట్టవచ్చు అని కూటమి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కు ముహూర్తం ఖరారు చేశారని కూడా ప్రచారం జరుగుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు కడపలో మహానాడు జరగనుంది. మహానాడుకు ముందే జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేస్తారని.. తద్వారా టిడిపి క్యాడర్లో ఫుల్ జోష్ వస్తుందని అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డిని అంత త్వరగా అరెస్టు చేయరని.. ముందు చుట్టూ ఉన్న నేతల చుట్టూ ఉచ్చు బిగిస్తారని మరో అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి

## బయిటకు వస్తున్న వైసీపీ సీనియర్ నేతలు

**విజయవాడ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి ది సోలో పెర్ఫార్మెన్స్. ఆ పార్టీకి కర్త, కర్మ,క్రియ ఆయనే. కుటుంబ సభ్యులకు సైతం ఆ పార్టీలో చోటు లేదని స్పష్టమైంది. సోదరితో పాటు తల్లి సైతం పార్టీకి దూరమయ్యారు. తన ఆర్థిక ప్రగతికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదిగా నిలబడి పని చేసిన విజయసాయిరెడ్డి సైతం పార్టీకి గుడ్ బై చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి మాటకు తిరుగులేదు. ఆయనకు ఎదురు చెప్పే ధైర్యం ఏ సీనియర్ చేయలేదు. ఆయన ముందు కూడా కూర్చోవడానికి వీలులేని పరిస్థితి ఉందని ఒక ప్రచారం ఉంది. అటువంటి జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఎదురు తిరుగుతున్నారు కొందరు సీనియర్లు. తిరుగుబాటు అనేకంటే.. జగన్మోహన్ రెడ్డికి ఉచిత సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పరాజయం ఎంతటి వారినైనా లోకువ చేస్తుంది అంటారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో అది స్పష్టం అవుతోంది.2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో చాలామంది సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు. ధర్మాన ప్రసాదరావు, ఆనం రామనారాయణ రెడ్డి లాంటి నేతలను పక్కన పెట్టారు. తన సొంత మార్క్ ఉండేలా క్యాబినెట్ ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు కూడా సీనియర్లు నోరు తెరవ లేకపోయారు. ఏదైనా ప్రభుత్వ పథకం ప్రారంభించే సమయంలో.. బటన్ నొక్కే సమయంలో సైతం తాను ఒక్కడే కుర్చీలో కూర్చునేవారు. తన తండ్రి సమకాలీకులైన మంత్రులకు సైతం కుర్చీలు ఏర్పాటు చేసే వారు కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎవరిని లెక్క చేసేవారు కాదు. అలాగని అధినేత జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించే సాహసం ఎవరు చేయలేకపోయేవారు.అయితే మొన్నటి ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. సీనియర్లు ఒక్కొక్కరు నోరు తెరుస్తున్నారు. బహిరంగంగానే జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను చెబుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి 100 కారణాలు అని ఆ మధ్యనే సీనియర్ నేత బొత్స సత్యనారాయణ చెప్పుకొచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచి పనులు చేసినా ప్రజలు తిరస్కరించాలని.. చంద్రబాబు మభ్యపెట్టి హామీలు ఇచ్చారని జగన్ పదేపదే చెబుతున్నారు. కానీ బొత్స లాంటి నేతలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 100 కారణాలు ఉన్నాయని చెప్పుకున్నారు. ఆ 100 కారణాలు ఏంటి అన్నది బహిరంగ రహస్యమే.

అది అధినేత జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన దేనని తెలుస్తోంది. పార్టీలో సీనియర్లకు గౌరవం ఇవ్వకపోవడం ఒక కారణమని కూడా చెప్పుకోవచ్చు. అయితే ఇప్పుడు అదే సీనియర్లు ఒక్కొక్కరు మీడియా ముందుకు వచ్చి మరి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలను తప్పుపడుతున్నారు. ఆయన మంచివాడు అంటూనే తీసుకున్న నిర్ణయాలు తప్పని మాత్రం చెబుతున్నారు.కడప జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి జగన్ మంచితనం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

జగన్ ఎప్పుడూ దేవుడు చూసుకుంటాడని అన్నారని.. కానీ జగన్ కు దేవుడుకు మధ్య చంద్రబాబు ఉన్న విషయాన్ని మరిచిపోయారని.. చంద్రబాబు కుటిల రాజకీయ వ్యూహకర్తతో పోల్చిన రాచమల్లు.. జగన్మోహన్ రెడ్డి అతి మంచి వాడు అని చెప్పుకొచ్చారు. మరో సీనియర్ నేత, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోకపోవడం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని కామెంట్స్ చేశారు. బిజెపితో కలిసి పోటీ చేసి ఉంటే అధికారంలోకి వచ్చే వాళ్ళమని తేల్చి చెప్పారు. అయితే ఇదే సీనియర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డికి సలహా ఇచ్చేందుకు సాహసించలేదు. ఇప్పుడు మాత్రం నోరు తెరిచి మంచివాడు అంటూనే జగన్మోహన్ రెడ్డిని తప్పుపడుతున్నారు.

## భూ భారతి అమలు చేయడం కోసం జూన్ 2 అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయడం కోసం ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి

**హుస్నాబాద్** ఆగస్టు 15 లోపు వీలైనంత వరకు జటిలమైన శాశ్వత సమస్యలను పరిష్కారం చేయడానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుంది.6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను ఈనెల 27 వ తేదీ ఫైనల్ చేస్తాం 3 నెలల వారికి శిక్షణ ఇచ్చి ప్రతి మండలానికి 8 మంది తగ్గకుండా సర్వేయర్లను ఏర్పాటు చేస్తాం.మొదటి దశ ఇందిరమ్మ ఇళ్లు 4 లక్షల 50 వేలు ఇప్పటికే ప్రకటించాం ఈ నెలాఖరులోపు లబ్ధిదారులను ప్రకటిస్తాం.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9872 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నాము.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంతో అదనంగా అక్కడే ఉండే గిరిజనుల సంఖ్యను బట్టి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది.

## చాట్ జీపీటీ, ఏఐని ఓన్ చేసుకుంటున్న బాబు

**విజయవాడ :** చంద్రబాబు. ఈ మాట వింటే గుర్తుకొచ్చే పేరు టెక్నాలజీ. దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేత చంద్రబాబు టెక్నాలజీకి జై కొట్టారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని.. తన స్నేహితుడు చంద్రబాబు టెక్నాలజీకి ఆధ్యుడు అని కొనియాడారు. గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబును చూసి చాలా నేర్చుకున్నానని చెప్పుకొచ్చారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మించిన ఘనత ఆయనదే. దీనిని ఆయన ప్రత్యర్థులు సైతం ఒప్పుకుంటారు. అయితే చంద్రబాబు తనకున్న ఈ బ్రాండ్ ను అన్ని సందర్భాల్లో వాడుకోగలరు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని చెబుతున్నారు. డ్రోన్స్ రంగానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇదంతా చంద్రబాబు ముందు చూపుతోనే చేస్తున్నారు.తాజాగా విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు ఏపీ సీఎం చంద్రబాబు. అక్కడ కూడా టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టెక్ ఏఐ కాంక్లేవ్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవారు. కానీ ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించినట్లు చెప్పారు. మరోవైపు జాతీయ రహదారుల విస్తరణ విషయాన్ని కూడా ప్రస్తావించారు. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి.. పేదరికం లేని సమాజమే లక్ష్యం అని తేల్చి చెప్పారు చంద్రబాబు. రైతు అనుబంధ రంగాల సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కూడా చెప్పారు.అయితే చంద్రబాబు తన ప్రసంగంలో చివరి మాటగా టెక్నాలజీని ప్రస్తావించారు. ఏ సమావేశం అయినా తాను టెక్నాలజీ గురించి మాట్లాడకుండా ఉండలేనని కూడా చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవడంలో భారతదేశ ముందు ఉండడం ఆనందంగా ఉందన్నారు. అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని విరివిగా వాడుకుంటున్నారని చెప్పారు. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రపంచంలోనే భారతీయులు ముందున్నారని చెప్పారు. అందులో తెలుగు ప్రజలు అధికంగా టెక్నాలజీని వాడుకొని అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. తద్వారా టెక్నాలజీకి తాను ఎంత ప్రాధాన్యం ఇచ్చానో.. తద్వారా ఎంత అభివృద్ధి జరిగిందో వివరించే ప్రయత్నం చేశారు. మొత్తానికి ఏ సమావేశం అయినా.. తన టెక్నాలజీకి కొంత భాగం చంద్రబాబు కేటాయించడం పరిపాటిగా మారింది.

## గ్రీవెన్స్ సెల్ లోనే లంచం... ఆత్మహత్యాయత్నం

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. వారంలో ఒకసారి ఇక్కడకు వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. ఇలా వస్తున్న ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదనతో ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరికొందరు అధికారులే షాక్ తినేలా ప్రవర్తిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌కు ఓ యువతి వచ్చింది. తన భూమి కబ్జా అయిందని చెప్పింది. భువనేశ్వరి అనే యువతి తన సమస్యను వివరించే అర్జీతోపాటు తన చెవిదుద్దులను కూడా అధికారుల ముందు పెట్టింది. దీంతో అధికారులు షాక్ తిన్నారు. తన భూమి కబ్జాకు గురి అయిందని వాపోయారు. తన భూమి వివాదం కోర్టులో ఉండగానే కొందరు వ్యక్తులు వచ్చి కబ్జా చేశారని. అక్కడ ఇల్లు నిర్మిస్తున్నారని తెలిపింది. భూ వివాదంపై స్థానిక నాయకత్వాన్ని అధికారులను కలిసినా ఎవరూ న్యాయం చేయడం లేదని ఆ యువతి బోరుమన్నారు. డబ్బులు ఉన్న వారికే న్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఉన్నతాధికారులైనా న్యాయం చేస్తారనే తన చెవి దుద్దులను తీసి ఇచ్చినట్టు చెబుతున్నారు. తనకు ఎవరి అండా లేదని అన్నారు. తాతయ్య తానే ఉంటున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. గుంటూరు జిల్లాలో కూడా కలెక్టరేట్ వద్ద మహిళ సూసైడ్ అటెంప్ట్ చేశారు. తన సమస్యలు చెప్పుకోవడానికి ఈ ఉదయం కలెక్టరేట్‌కు వెళ్లారు. తన స్థలం కబ్జాకు గురి అయిందని చాలా రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు. అందుకే ఇవాళ కలెక్టరేట్‌కు వచ్చిన ఆమె తన తెచ్చుకున్న పురుగుల మందు తాగేశారు. పురుగుల మందు తాగేసిన మహిళ తన భూమి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఈ విషయం చెప్పేసి అక్కడే కూర్చుండిపోయారు. వెంటనే అధికారులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. స్పాట్‌కు వచ్చిన పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. తాను అక్కడి నుంచి కదలబోనంటూ భీష్మించించారు. తన భూమిని కబ్జా చేసిన వాళ్ళపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తానికి ఆమెను అధికారులు ఒప్పించి అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# ‘ది విచ్ రివేంజ్’ (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!




ఇది ఉక్రెయిన్ భాషలో రూపొందిన హారర్ థ్రిల్లర్. ఆగస్టు 22 .. 2024లో ఈ సినిమా అక్కడ విడుదలైంది. ఆండ్రీ కొలెస్నిక్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, హిందీలో జియో హాట్ స్టార్ లో అందుబాటులో ఉంది. ఇక అమెజాన్ ప్రైమ్ లో తెలుగుతో పాటు నాలుగు భాషలలో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా కథేమిటనేది ఇప్పుడు చూద్దాం.

**కథ:** ఉక్రెయిన్ లోని ‘కోనోటాప్’ నగరానికి చెందిన ఆండ్రీ – ఒలేనా చాలా కాలం నుంచి ప్రేమించుకుంటూ ఉంటారు. ఇద్దరూ కలిసి చాలా హ్యాపీగా కాలం గడుపుతూ ఉంటారు. త్వరలో పెళ్లి చేసుకోవాలనే ఆలోచనలో ఉంటారు. అలాంటి పరిస్థితుల్లోనే రష్యా వైపు నుంచి యుద్ధ మేఘాలు అలుముకుంటాయి. రష్యా సైనికులు అన్ని వైపుల నుంచి దాడులు మొదలుపెడతారు. అలాంటి పరిస్థితుల్లో అక్కడి నుంచి ఆండ్రీ – ఒలేనా బయటపడాలనుకుంటారు. రష్యా ఆర్మీ కంటపడకుండా తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నిస్తారు. ఆ సమయంలో రష్యా సైనికులు వాళ్లను అడ్డుకుంటారు. ఎంతగా చెబుతున్నా వినిపించుకోకుండా వాళ్లిద్దరిపై కాల్పులు జరుపుతారు. ఒలేనాను ఒక సురక్షిత ప్రదేశానికి చేర్చిన ఆండ్రీ, అప్పటికే బుల్లెట్ కారణంగా అయిన గాయాల వలన మరణిస్తాడు. అతనితో గడిపిన క్షణాలను తలచుకుని ఒలేనా కుమిలిపోతుంది. ఆండ్రీ మరణానికి కారకులైన రష్యా సైనికులను అంతం చేయాలని నిర్ణయించుకుంటుంది. అందుకోసం గతంలో తనకి తెలిసిన తాంత్రిక శక్తులను ఆశ్రయించాలని భావిస్తుంది. ఒలేనా తాంత్రిక శక్తులను తిరిగి పొందడం వలన రష్యా సైనికులు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది? వాళ్లపై ప్రతీకారం తీర్చుకోవాలనే ఆమె కోరిక నెరవేరుతుందా? అనేది కథ.

**విశ్లేషణ:** యుద్ధం నేపథ్యంలో సాగే కథలు .. దుష్ట శక్తుల నేపథ్యంలో రూపొందిన సినిమాలు చాలానే వచ్చాయి. ఈ రెండు అంశాలను కలుపుతూ తెరకెక్కించిన సినిమా ఇది. శత్రు సైనికులపై క్షుద్రశక్తులను ప్రయోగించడమనేది ఈ కథలోని కొత్త అంశంగా కనిపిస్తుంది. తాను ప్రేమించిన వ్యక్తిని హతమార్చిన శత్రుసైనికులపై, ఒక మంత్రగత్తె తీర్చుకునే ప్రతీకారం అనే లైన్ విన్నప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపిస్తుంది. ఒక వైపున యాక్షన్ సన్నివేశాలు .. మరోవైపున మాయలు – మంత్రాలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని అనుకోవడం సహజం. అలాంటి ఊహలకు చాలా దూరంలో కనిపించే కంటెంట్ ఇది. శత్రు సైనికులపై క్షుద్ర మంత్రాలను ప్రయోగించడం .. సైనికులను చంపుతూ వెళ్లడం ఏ మాత్రం ఆసక్తికరంగా .. చూడదగినవిగా ఉండవు. విపరీతమైన హింస – రక్తపాతాలతో, చూడటానికి జుగుప్స కరమైన దృశ్యాలతో ఈ కథ నడుస్తుంది. సాధారణమైన ప్రేక్షకులు చూడలేని కంటెంట్ ఇది.

**పనితీరు:** దేశాల మధ్య యుద్ధం .. శత్రు దేశానికి చెందిన సైనికులను ఓ మంత్రగత్తె చంపడం అనే లైన్ ను ఎంచుకోవడం వరకూ కొత్తగానే అనిపిస్తుంది. కానీ అందుకోసం రాసుకున్న సన్నివేశాలు ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించలేకపోగా, అసహనాన్ని కలిగిస్తాయి. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం.. ఎడిటింగ్ గురించి మాట్లాడుకోవడానికి పెద్దగా ఏమీ లేదు.

**ముగింపు:** శత్రు సైనికుల ఆగడాలు .. తాంత్రిక పూజలకు సంబంధించిన దృశ్యాలను కుతూహలాన్ని రేకెత్తించేలా చిత్రీకరించవచ్చు. కానీ దర్శకుడు అత్యంత జుగుప్స కరమైన దృశ్యాలను తెరపైకి తీసుకుని వచ్చాడు. హింస – రక్తపాతంతో పాటు, శృంగార పరమైన దృశ్యాలు కూడా ఉన్న ఈ సినిమాను ఫ్యామిలీతో కలిసి చూడకపోవడమే బెటర్.

## గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట..!

### – షరతులతో బెయిల్ ఇచ్చిన ప్రత్యేక కోర్టు..!



గోల్డ్ స్మగ్లింగ్ కేసు లో కన్నడ నటి రన్యారావు తో పాటు తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ. 2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని.. దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని.. భవిష్యత్‌లో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ 60 రోజుల్లోగా చార్జిషీట్‌ని దాఖలు చేయలేకపోయారు. ఈ క్రమంలో రన్యారావు, తరుణ్ రాజ్ ఇద్దరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న బంగారం స్మగ్లింగ్ కేసులో డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపులోకి తీసుకొని.. రూ. 12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. 14.2 కిలోల విదేశీ బంగారు కడ్డీలను తీసుకెళ్తున్నట్లు ఆమె గుర్తించింది. ఇదే కేసులో తరుణ్ రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ముగ్గురు బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న కేంద్రం ముగ్గురిపై కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు నిందితులను నిర్బంధించడానికి చట్టం వీలు కల్పిస్తుంది. ఇటీవల రాన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ విచారణ జూన్ 3వ తేదీకి వాయిదాపడింది.

## యంగ్ క్రికెటర్ ను హగ్ చేసుకున్న ఫొటోపై ప్రీతి జింటా స్పందన



బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ జట్టు (ఐపీఎల్) సహ యజమాని ప్రీతి జింటా, ఓ యువ క్రికెటర్‌ను తాను ఆలింగనం చేసుకున్నట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోపై స్పందించారు. అది పూర్తిగా మార్ఫింగ్ చేసిన చిత్రమని, అందులో ఎలాంటి వాస్తవం లేదని ఆమె స్పష్టం చేశారు. అసలు విషయం నిర్ధారించుకోకుండా, అదే మార్ఫింగ్ ఫొటోను ఉపయోగించి ఓ వెబ్‌సైట్ కథనం ప్రచురించడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రీతి జింటా సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే, ఈ నెల 18వ తేదీన రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత, ప్రీతి జింటా, యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీని ఆప్యాయంగా కౌగిలించుకున్నారంటూ కొందరు ఓ ఫొటోను ఇంటర్నెట్‌లో పోస్ట్ చేశారు. ఈ ఫొటో కొద్ది సేపట్లోనే వైరల్‌గా మారింది. ఇదే అంశంపై ఓ గుజరాతీ వెబ్‌సైట్ కూడా ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలోనే నటి ప్రీతి జింటా స్పందిస్తూ, “ఆ ఫొటో మార్ఫింగ్ చేయబడింది. నిజానిజాలు తెలుసుకోకుండా ఓ వెబ్‌సైట్ ఇలాంటి వార్తను ఎలా ప్రచురిస్తుందో అర్థం కావడం లేదు. ఇది చాలా షాకింగ్‌గా ఉంది” అంటూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. నిజానికి, పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రీతి సహ యజమానిగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యర్థి జట్టు సభ్యుడైన యువ క్రికెటర్ వైభవ్‌తో ఆమె అంత చనువుగా ప్రవర్తించడంపై పలువురు సందేహాలు వ్యక్తం చేసినప్పటికీ, అది టెక్నాలజీ సాయంతో సృష్టించిన నకిలీ చిత్రమని తేలిపోయింది. ఈ ఘటనతో సోషల్ మీడియాలో ప్రచారమయ్యే ప్రతీ విషయాన్ని గుడ్డిగా నమ్మకూడదని మరోసారి స్పష్టమైంది.

## బికినీలో కియారా అందాల ఆరబోత!.. అన్ని ఫస్ట్ టైం అంటూ నటి పోస్ట్

**బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు బ్రహ్మాస్త్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. నేడు ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా వార్ 2 టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈరోజు ఉదయం విడుదలైన ఈ టీజర్ మిలియన్స వ్యూస్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్ వైరలవ్వడానికి మరో ముఖ్య కారణం ఇందులో నటి కియారా అద్వానీ బికినీలో నటించడం. బికినీలో కియారా మొదటిసారి కనిపించడంతో ప్రస్తుతం సోషల్ మీడియా అంతటా ట్రెండింగ్‌గా మారింది. మరోవైపు వార్ 2 టీజర్‌పై స్పెషల్ పోస్ట్ పెట్టింది కియారా. ఈ సినిమా తన కెరీర్‌లో అనేక మొదటి అనుభవాలను అందించిందని కియారా అద్వానీ పంచుకుంది.**

**యష్ రాజ్ ఫిలింస్‌తో ఇది తన మొదటి సినిమా అని, అలాగే తన మొదటి యాక్షన్ సినిమా అని ఆమె పేర్కొంది. హృతిక్ రోషన్ మరియు జూనియర్ ఎన్టీఆర్ వంటి గొప్ప నటులతో, దర్శకుడు అయాన్ ముఖర్జీతో కలిసి పనిచేయడం కూడా ఇదే తొలిసారి అని కియారా వెల్లడించింది.**
**అన్నింటికీ మించి, టీజర్‌లో తాను బికినీలో కనిపించడం కూడా ఇదే తొలిసారి అని కియారా చెప్పడం విశేషం.**



## ‘వార్ 2’ టీజర్‌కి సూపర్ రెస్పాన్స్ : అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు



నేడు నందమూరి అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఆయన నటిస్తున్న వార్ 2 నుంచి చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్‌కి వస్తున్న రెస్పాన్స్‌కి సంబంధించి తన అభిమానులకు జూనియర్ ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక నోట్ విడుదల చేశాడు. జూనియర్ ఎన్టీఆర్ తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినీ ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఎప్పుడూ అభిమానులే ముందుగా గుర్తుకొస్తారని ఆయన అన్నారు. “నాకు నిరంతరం తోడుగా ఉండి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నా ప్రియమైన అభిమానులకు ధన్యవాదాలు” అని ఆయన పేర్కొన్నారు. ‘వార్ 2’ టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడం పట్ల జూనియర్ ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. “వార్ 2 టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆగస్టు 14న మీరందరూ సినిమాను చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని ఆయన తెలిపారు. అలాగే, తన శ్రేయోభిలాషులు, మీడియా, చిత్ర పరిశ్రమలోని సహోద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. “నా శ్రేయోభిలాషులందరికీ, మీడియాకు, చిత్ర పరిశ్రమలోని నా సహోద్యోగులకు మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు బిగ్ థాంక్యూ. ఎప్పటికీ కృతజ్ఞుడిని” అంటూ తన ప్రేమను తెలియజేశారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ‘దేవర’ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

## షూటింగ్‌లో గాయపడ్డ రాశి ఖన్నా..



ప్రముఖ నటి రాశి ఖన్నా ఒక సినిమా షూటింగ్‌లో గాయపడినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. షూటింగ్ జరుగుతుండగా జరిగిన ఒక ఘటనలో ఆమె ముఖానికి మరియు చేతులకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఇక గాయలకు సంబంధించి కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. ఈ ఫొటోలలో రాశీ ముఖంపై చిన్నపాటి గీతలు మరియు చేతులపై కమిలిన గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.”కొన్ని పాత్రలు మనల్ని అడగవు. వాటిని చేయాలంటే నీ శరీరం, నీ శ్వాస, నీకు తగిలే గాయాలు అన్నీ ఇవ్వాలి. నువ్వు ఒకసారి తుఫానులా తయారయ్యాక, ఉరుము వచ్చిన భయపడవు. త్వరలో రాబోతుందంటూ” రాశీ పోస్ట్ చేసింది. అయితే రాశీ ఎందులో నటిస్తుంది అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. మరోవైపు రాశి ఖన్నా త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్థిస్తున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 11, Issu: 348